## మంచిమాట

సంతోషం సీతాకోకచిలుక లాంటిది. అందుకోవాలని వెంటపడితే చిక్కకుండా ఎగిరిపోతుంది. మన పని మనం చేసుకుంటూ ప్రశాంతంగా కూర్చుంటే వచ్చి పైన వాలుతుంది.

నిజాల నిగ్గు తేల్చే

# చర్చ

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 28 సంచిక : 85 శనివారం, డిసెంబర్ 20, 2025 , పేజీలు - 12 వెల : 2/-




## ప్రజావాణితో సమస్యలకు
# పరిష్కారం

**74శాతం ఫిర్యాదులు పరిష్కరించాం**

**రెండేళ్ల ప్రజావాణి వార్షికోత్సవంలో భట్టి**

**హైదరాబాద్,డిసెంబర్19 :** ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకోసం తామంతా అహరహం శ్రమిస్తున్నామని అన్నారు. అలాగే సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లల్లో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని తెలిపారు. బేగంపేట ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి ప్రజావాణి 2వ వార్షికోత్సవానికి భట్టి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజావాణి ఇన్‌ఛార్జి దివ్యదేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు లబ్దిదారుల తమ అనుభవాల పంచుకున్నారు. అంకితభావంతో సేవలు అందించి.. ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేసిన అధికారులను సన్మానించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ...

మిగతా2లో...

## శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

**అమ్రాబాద్ వద్ద స్వాగతించిన కలెక్టర్, ఎస్పీలు**



**నాగర్‌కర్నూలు,19 :** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ హైదరాబాద్ చేరుకున్నారు. శ్రీశైలం వెళ్లే క్రమంలో నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ

మిగతా2లో...

## ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా
# తేనీటి విందు



**సరదాగా ముచ్చిటించుకున్న సభ్యులు**

**హాజరైన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ సింగ్**

**ప్రధాని విదేశీ పర్యటనపై ప్రియాంక ఆరా**

**న్యూఢిల్లీ,డిసెంబర్19 :** పార్ల మెంటు శీతాకాల సమావేశాలు మూడువారాల పాటు వాడివేడి చర్చలు, వాకౌట్లు, నిరసనల మధ్య ముగిసాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడటంతో సభలోని వాతావరణాన్ని తేలిక చేసేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం ఉదయం ఎంపీలందరికీ తన నివాసంలో తేనేటి విందు ఇచ్చారు. గత సమావేశాల మాదిరిగా కాకుండా ఈ టీపార్టీకి విపక్ష ఎంపీలు కూడా హాజరయ్యారు. స్నేహపూర్వక వాతావరణంలో సరదా ముచ్చ ట్లతో సభ్యులంతా సందడిగా

మిగతా2లో...



## క్రిస్మస్ వేడుకలకు సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,డిసెంబర్19 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి అజారుద్దీన్, క్రిస్టియన్ మైనారిటీ నేతలు కలిసారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అజారుద్దీన్, క్రిస్టియన్ మైనారిటీ నేతలు ఆహ్వానం అందించారు. ఏటా ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తోంది. మైనార్టీ శాఖ దీనిని చేపట్టింది.

## ఉద్యోగ నియామకాల్లో
# పారదర్శకతకు పెద్దపీట

**సమస్యలపై వేగంగా స్పందించి..చర్యలు తీసుకోవాలి**

**వికసిత భారత్ లక్ష్య సాధనలో సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకం**

**పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముర్ము**




**హైదరాబాద్,డిసెంబర్19 :** ఉద్యోగ నియామకాల విషయంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు వేగంగా స్పందిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సదస్సులో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నా. 1950 తర్వాత యూపీఎస్సీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఏర్పాటు మొదలైంది. ఈ విషయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారు. నియామకాల్లో పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. ఎదురవుతున్న సవాళ్ల కు త్వరితగతిన పరిష్కారం అవసరం అని రాష్ట్రపతి అన్నారు. నియామకాల్లో పారదర్శకత, ప్రజల్లో విశ్వసనీయత

మిగతా2లో...

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

**ఎంపిటిసి,జడ్పీటిసిలకు ప్రిపేర్ కండి**

- ఇక అన్ని ఎన్నికల్లో మనమే గెలవాలి
- గెలిచిన సర్పంచ్‌ల అభినందనలో కెటిఆర్




**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్19 :** పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడం సులభం కానీ.. పంచాయతీ ఎన్నికల్లో గెలవడం కష్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ 10 సీట్లు గెలవలేదని.. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ 80 గ్రామాల్లో గెలిచిందని తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సమావేశమైన కేటీఆర్.. వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికలు అయిపోయాయి కాబట్టి.. పగలు, పంచాయితీలో

మిగతా2లో...

## మానవ ప్రమేయం లేకుండా
# పరకామణి లెక్కింపు

**ఎఐతో పాటు, ఆధునిక యంత్రాలు వినియోగం**

**టిటిడికి హైకోర్టు కీలక ఆదేశాలు**




**అమరావతి,19 :** తిరుమల శ్రీవారి ఆలయ పరకామణి కానుకల లెక్కింపుపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించాలని టిటిడిని హైకోర్టు ఆదేశించింది. ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని సూచించింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశల్లో

మిగతా2లో...

## 41మంది మావోయిస్టుల
# లొంగుబాటు

**డిజిపి శివధర్ ఎదుట లొంగిన నక్సల్స్**

**లొంగిన వారిలో రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి**

**కామారెడ్డికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**



**హైదరాబాద్,డిసెంబర్19:** నిషేధిత మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో 41 మంది మావోయిస్టు ఆయుధాలతో సహా లొంగిపోయారు. వీరిలో బటాలియన్, వివిధ డివిజనల్, ఏరియా కమిటీ స్థాయి నాయకులు కూడా ఉన్నారు. మొత్తం 24 ఆయుధాలు, 733 తూటాలు, 8 బీజీఎల్ షెల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఇద్దరు తెలంగాణ వాళ్లు ఉండటం గమనార్హం. పోలీసుల వివరాల ప్రకారం..

## నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

- క్రాప్‌లోన్ కట్టేందుకు వెళ్లిన రైతు వద్ద దొంగనోట్లు
- మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో పంచినవిగా అనుమానం
- పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభం




2లో

## ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా
# తెలంగాణ

- ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్ మరింత అభివృద్ధి
- షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్19:** దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఫిల్మ్, టెలివిజన్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సులభ ంగా, సౌకర్య వంతంగా సినిమాల నిర్మాణానికి తెలంగాణ ఎంతో అనుకూ లంగా మారిందన్నారు. సాంస్కృతిక శాఖ

మిగతా2లో...

# పంచాయితీలకు సెలవ్.. పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

పక్కనబెట్టి కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ప్రజలు గులాబీ జెండాను గుండెలను హత్తుకున్నారని కేటీఆర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెండు వైపులా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే నిలబడ్డారని తెలిపారు. త్వరలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగబోతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీకి, మండల పరిషత్‌కు అనుసంధానకర్త ఎంపీటీసీ అని కేటీఆర్ తెలిపారు. అలాగే జిల్లా పరిషత్‌కు, మండల పరిషత్‌కు సమన్వయకర్త జడ్పీటీసీ అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికలతో పంచాయితీలు పక్కనపెట్టాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లలెప్లలెనా డంపింగ్ యార్డులు, ప్రగతి వనాలు ఏర్పాటు చేశామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పల్లెలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు.సిరిసిల్లలో ఉన్న 57 ఎంపీటీసీ స్థానాలు గెలిచేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరూ కలిసి కాంగ్రెస్‌పై కొట్లాడాలన్నారు. గులాబీ గెలుపును చూసి కాంగ్రెస్ పరేషన్ అయితోందని తెలిపారు. ఓడిపోయిన అభ్యర్థులు కూడా ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. పాత తరం నాయకులు, కొత్త తరాన్ని కలుపుకుంటూ ముందుకుపోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటికప్పుడు మాటలు మారుస్తున్నారని కేటీఆర్ అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మొదట 66 శాతం సర్పంచ్ స్థానాలు గెలిచామని చెప్పారని తెలిపారు. వెంటనే మాటమార్చి స్థానిక ఎన్నికలతో పార్టీకి సంబంధం లేదంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి లాగే ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా మాటలు మారుస్తున్నారని అన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు మాటమార్చి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని తెలిపారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని పరిస్థితిలో కడియం, పోచారం ఉన్నారని విమర్శించారు. గడ్డిపోచలాంటి పదవి కోసం చూరుకు గబ్బిలాల్లా వేలాడుతున్నారని ఎద్దేవా చేశారు.గెలుపు కోసం కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ ప్రభంజనమే అందుకు నిదర్శనమని చెప్పారు. సర్పంచ్ అయినా ఎమ్మెల్యే, ఎంపీలు అయినా ప్రజల కోసమే పనిచేయాలని అన్నారు. ప్రతిపైసా ప్రజల కోసమే ఖర్చు పెట్టాలని సూచించారు. ఐదు అంచెల్లో ప్రభుత్వాన్ని ఎలా నడపాలో అంబేద్కర్ రాజ్యాంగంలో చెప్పారని గుర్తుచేశారు. కేంద్రం పైసలు ఇయ్యకున్నా.. రాష్ట్ర నిధులు ఉంటాయని తెలిపారు. గ్రామ పంచాయతీ నిధులు ఫైనాన్స్ కమిషన్ నుంచి వస్తాయని పేర్కొన్నారు. దాన్ని ఆపే హక్కు ఎమ్మెల్యేలకు లేదు.. సీఎం రేవంత్ రెడ్డికి కూడా ఉండదని స్పష్టం చేశారు.

# నిజామాబాద్ జిల్లాలో దొంగనోట్ల కలకలం

**నిజామాబాద్,డిసెంబర్19:** బ్యాంక్ రుణం కట్టేందుకు వచ్చిన వ్యక్తి దగ్గర అన్నీ దొంగనోట్లు ఉండడంతో అధికారులు ఖంగుతిన్నారు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. బ్యాంకులో పంట రుణం చెల్లించేందుకు తీసుకొచ్చిన నగదు పూర్తిగా దొంగ నోట్లుగా బ్యాంకు అధికారులు గుర్తించారు. రైతు తీసుకొచ్చిన రూ. 2,08,500 లలో అన్నీ రూ.500 నోట్లు నకిలీగా తేల్చారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బ్యాంకు అధికారులు వర్ని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. నిజామాబాద్ జిల్లాలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన రైతు నరెడ్ల చిన్నసాయిలు పంట రుణం చెల్లించేందుకు గురువారం సాయంత్రం వర్ని మండల కేంద్రంలోని కెనరా బ్యాంకుకు రూ. 2,08,500 తీసుకొచ్చాడు. ఈ క్రమంలో నగదును చెల్లించేందుకు క్యాష్ కౌంటర్‌లో ఇచ్చాడు. క్యాష్ కౌంటింగ్ యంత్రంలో నోట్లను లెక్కిస్తుండగా నకిలీ నోట్లు వచ్చాయి. అప్రమత్తమైన బ్యాంకు అధికారులు, సిబ్బంది డబ్బు ఎక్కడి నుంచి తెచ్చావని రైతును ప్రశ్నించడంతో అక్కడి నుంచి పరారయ్యాడు. రైతు తీసుకొచ్చిన రూ. 500 నోట్లను బ్యాంకు సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించగా.. అవన్నీ నకిలీ నోట్లేనని గుర్తించారు. నాలుగు రూ.500 నోట్ల కట్టలపై ఒక్కొక్క కట్టపై ఒకేరకమైన క్రమసంఖ్య ఉండటాన్ని గుర్తించారు. దీంతో నకిలీనోట్లని నిర్ధరించి గురువారం రాత్రి వర్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంకు అధికారి పంకజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నకిలీ నోట్ల వ్యవహారం వర్ని మండలంలో కలకలం సృష్టించింది. పరారీలో ఉన్న రైతు కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే ఇదంతా మొన్నటి పంచాయితీ ఎన్నికల్లో పంచిన డబ్బుగా చర్చిస్తున్ఆరు. ఈజీగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు నకిలీ నోట్ల ప్రింటింగ్ కు పాల్పడుతున్నారు. దొంగనోట్లను ముద్రించి గుట్టుచప్పుడు కాకుండా చలామణిలోకి తీసుకొస్తున్నారు. సర్పంచ్ ఎన్నికల్లో జోరుగా దొంగ నోట్ల చలామణి అయినట్లు అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. 417 రూ.500 నోట్లు నకిలీగా పోలీసులు తేల్చారు. కాగా ఇవే నోట్లను ఓ అభ్యర్థి సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసినట్లు తేలడంతో గ్రామస్థులు లబోదిబో మంటున్నారు. ఓటు వేసేందుకు నోటు తీసుకున్న వారిలో గుబులు మొదలైంది. స్థానిక ఎన్నికల్లో దొంగనోట్లు చలామణి కావడంతో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సహా పలువురు సినీ ప్రముఖులు, విశ్లేషకులతో కలిసి హైదరాబాద్ ప్రసాద్ ఐమ్యాక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ మొదటి ఎడిషన్‌ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వెంకట్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ – 2025.. మన హైదరాబాద్‌కు, మన తెలంగాణకు ఒక మంచి ఆరంభం అని పేర్కొన్నారు. హైదరాబాద్ అంటేనే సినిమాగా పేరుగాంచింద న్నారు. దేశం నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి సినిమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. పెద్ద సినిమాలు ఒకవైపు.. షార్ట్ ఫిల్మ్స్ మరోవైపు తీయడం వల్ల హైదరాబాద్ పేరు ప్రఖ్యాతలు మరింత పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. కొత్త టాలెంట్ ఎక్కువగా షార్ట్ ఫిల్మ్స్ నుంచి వస్తోందన్నారు మంత్రి. షార్ట్ ఫిల్మ్స్ యువతకు ఫ్రీడమ్ ఇస్తాయని.. కొత్తగా ఆలోచించడానికి.. కొత్తగా ట్రై చేయడానికి..

తమ కథని తమ స్టైల్‌లో చెప్పడానికి.. అవకాశాన్ని కల్పిస్తాయన్నారు కోమటిరెడ్డి. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న చాలామంది ఫిల్మ్ మేకర్స్ మొదట షార్ట్ ఫిల్మ్స్‌తోనే మొదలుపెట్టారని గుర్తు చేశారు మంత్రి. సినిమాటోగ్రఫీ మంత్రిగా తాను ఒక విషయం స్పష్టంగా చెప్తున్నానని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం సినిమా రంగానికి పూర్తి మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారాయన. 'మంచి టాలెంట్‌కు అవకాశం రావాలి.. యువ ఫిల్మ్ మేకర్స్ ముందుకు రావాలి.. వాళ్లకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలి.. అదే మా ప్రభుత్వ ఆలోచన.' అని ఉద్ఘాటించారు మంత్రి కోమటిరెడ్డి. తమ లక్ష్యం చాలా సింపుల్ అని.. దేశంలోనే ఫిల్మ్ మేకర్స్‌కి బెస్ట్ స్టేట్‌గా తెలంగాణను మార్చాలన్నారు. అనుమతులు ఈజీగా ఉండాలి. 15–20 నిమిషాల షార్ట్ ఫిల్మ్ కూడా మనసులను తాకగలదు. ధైర్యంగా కొత్త కథలు చెప్పండి.

ముందుకు వెళ్లండి.' అంటూ యువ ఫిల్మ్ మేకర్స్‌లో ఉత్తేజాన్ని నింపారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్‌లో ఇంటర్నేషల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం తెలంగాణకు మైలురాయిగా పేర్కొన్న మంత్రి కోమటిరెడ్డి.. యువ ప్రతిభావంతులను వెలికితీసేందుకు, కొత్త ఆలోచలనకు అంకురార్పణ చేసేందుకు లఘు చిత్రాలు ఎంతో దోహదపడతాయన్నారు. సినిమాల్లో ప్రజల సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించాలని మంత్రి జూపల్లి.. ఔత్సాహిక దర్శక నిర్మాతలకు సూచించారు.

# ఉద్యోగ నియామకాల్లో పారదర్శకతకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పెంచడంపై దృష్టి సారించాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. నియామకాల్లో ఎదురవుతున్న సవాళ్లకు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అలాగే నియామకాల్లో పారదర్శకత, నైతికత అవసరమని స్పష్టం చేశారు. నైపుణ్యాలు నేర్పవచ్చుని కానీ సమగ్రత లోపాన్ని మాత్రం భర్తీ చేయలేమన్నారు. టెక్నాలజీ సవాళ్లను ఎదుర్కొనేలా పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని కమిషన్ చైర్మన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సూచించారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు జరగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్లు.. ఈ సదస్సుకు హాజరయ్యారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన పద్ధతులు, పరస్పర సహకారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్రపతి ముర్ముకు రామోజీ ఫిలిం సిటీలో ఘన స్వాగతం పలికారు. ఆమె వెంట తెలంగాణకు చెందిన పలువురు మంత్రులతోపాటు ఉన్నతాధికారులు ఉన్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మయూపీఎస్సీ చైర్మన్ అజయ్‌కుమార్, యూపీఎస్సీ కార్యదర్శి శశి రంజన్ కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సదస్సు శనివారంతో ముగియనుంది. ఈ సదస్సుకు భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరుకాను న్నారు. అంతకుముందు బొల్లారం రాష్ట్రపతి భవన్ నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. దేశంలోని పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన ద్రౌపదీ ముర్ము.. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో రామోజీ ఫిల్మ్‌సిటీకి చేరుకున్నారు. రాష్ట్రపతి వెంట గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్క ఉన్నారు. దేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించారు. సదస్సు అనంతరం సాయంత్రం రామోజీ ఫిల్మ్‌సిటీలో వివిధ ప్రదేశాలను ద్రౌపదీ ముర్ము సందర్శించారు.

# 41మంది మావోయిస్టుల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్/కంపెనీ స్థాయి కమిటీ సభ్యులు, 12 మంది ఏరియా/ప్లాటూన్ కమిటీ సభ్యులు, 23 మంది సాధారణ పార్టీ సభ్యులు ఉన్నారు. ఇన్సాస్ ఎల్ఎంజీ, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిళ్లు, .303 రైఫిళ్లు తదితర ఆయుధాలు లొంగుబాటులో భాగంగా అప్పగించారు. మావోయిస్టు పార్టీలో సంస్థాగత బలహీనత, నాయకత్వంపై నమ్మకం తగ్గడం, అడవుల్లో తీవ్ర జీవన కష్టాలు, భద్రతా బలగాల ఒత్తిడి కారణంగానే తాము ప్రధాన జనజీవనంలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు లొంగిపోయిన మావోయిస్టులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుకు స్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి రాష్ట్ర పునరావాస విధానం ప్రకారం డివిజనల్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, పార్టీ సభ్యులకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకం అందించనున్నారు. ఆయుధాలపై అదనపు రివార్డు కూడా ఇవ్వనున్నారు. మొత్తంగా రూ.1.46 కోట్లకు పైగా నగదు ప్రోత్సాహకాలు లభించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు మరింత బలహీన పడతాయని, మిగిలిన అజ్ఞాత కేడర్లు కూడా హింసను వీడి జనజీవనంలోకి రావాలని పోలీసులు పిలుపునిచ్చారు.నక్సలిజాన్ని రూపుమాపేందుకు, మావోయిస్టులను ఏరివేసేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మావోలు భద్రతబలగాల ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. మరికొందరు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ క్రమంలో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట 40 మంది మావోయిస్టులు లొంగిపోయారు. డీజీపీ సమక్షంలో జనజీవన స్రవంతిలో మావోయిస్టులు కలిసిపోయారు.. లొంగిపోయిన వాళ్లలో ముగ్గురు రాష్ట్రస్థాయి లీడర్లు.. కొందరు హిడ్మా బెటాలియన్ కమాండర్స్ ఉన్నారు. లొంగిపోయిన వారిలో కామారెడ్డికి చెందిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి ఎర్రగొల్ల రవి, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఆరుగురు డివిజన్ కమిటీ సభ్యులు, ఇద్దరు తెలంగాణ వాసులు ఉన్నారు. మిగతా మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిగా డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

# శ్రీశైలం పర్యటనలో ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి)

పాటిల్ స్వాగతం పలికారు. శుక్రవారం భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిలకు స్పీకర్ ఓంబిర్లా తేనీటి విందు

(మొదటి పేజీ తరువాయి)

గడిపారు. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా స్పీకర్ ఇచ్చిన టీపార్టీలో పాల్గొన్నారు. విపక్షం తరఫున ప్రాతినిధ్యం వహించారు. 20 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశంలో ఓం బిర్లా, మోదీతో పాటు రాజ్‌నాథ్ సింగ్ కూర్చుని ఉండగా ఆయన పక్కన ప్రియాంక ఆసీనులయ్యారు. తన నియోజకవర్గం వయనాడ్ నుంచి తెచ్చుకున్న ఒక మూలికను ఎలర్జీ రాకుండా తీసుకుంటూ ఉంటానని ప్రియాంక వివరించా రట. మోదీ ఇటీవల జరిపిన ఇథియోపియా, జోర్డాన్, ఒమన్ పర్యటన గురించి ప్రియాంక అడగగా, బాగా జరిగిందని ఆయన బదులిచ్చారు. సమాజ్‌వాదీ పార్టీ నేత ధర్మేంద్ర యాదవ్, ఎన్‌సీపీ (ఎస్‌పీ) నేత సుప్రియా సులే, సీపీఐ నేత డి.రాజా కూడా సమావేశం లో పాల్గొన్నారు. శీతాకాల సమావేశాలను మరికొద్ది రోజులు పొడిగించి ఉండాల్సిందని ధర్మేంద్ర యాదవ్ అభిప్రాయపడగా, ఆయనకు గొంతు నొప్పి రాకుండా ఇక్కడితో ముగించామని మోదీ సరదాగా బదులిచ్చారు. బాగా ప్రిపేర్ అయి సభకు వచ్చారంటూ ఎన్‌కే రామచంద్రన్ తదితర విపక్ష ఎంపీల ను పీఎం అభినంది ంచారు. పాత పార్లమెంటు భవనంలో మాదిరిగానే న్యూ పార్లమెంట్ బిల్డింగ్‌లో ఎంపీల కోసం ఒక సెంట్రల్ హాల్ చేర్చాలని పలువురు ఎంపీలు మోదీని కోరారు. సెంట్రల్ హాలులో ఎంపీలు, రిటైర్‌మెంట్ అయిన ఎంపీలు చర్చించుకునే వారు. దీనిపై మోదీ సరదాగా స్పందించారు. అది రిటైర్‌మెంట్ తర్వాత కదా...ఇంకా మీరు చాలా సేవ చేయాల్సి ఉంది.. అని అనడంతో సమావేశ ంలో నవ్వులు వెల్లివిరిసాయి. విపక్ష పార్టీ సభ్యులను సభలో మాట్లాడేందుకు అనుమతించడం లేదని ఆరోపిస్తూ గత పర్యాయం స్పీకర్ టీ పార్టీని రాహుల్, ఇతర విపక్ష నేతలు బాయ్‌కాట్ చేశారు. అయితే ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో విపక్షాల విషయంలోనూ స్పీకర్ సముచితంగా వ్యవహరించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అభిప్రాయ పడ్డారని, స్పీకర్ టీపార్టీకి విపక్ష ఎంపీలంతా తప్పనిసరిగా హాజరుకావాలనే నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది.

# మానవ ప్రమేయం లేకుండా పరకామణి లెక్కింపు

(మొదటి పేజీ తరువాయి)


సంస్కరణలు చేపట్టాలని.. తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేసింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపులో భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశిం చింది. కానుకలను వర్గీకరించడంతో పాటు విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐని ఉపయోగించాలని సూచించింది. విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొంది. దీనిపై 8 వారాల్లోపు ముసాయిదా రూపొందించి సమర్పించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశిం చింది. కానుల లెక్కింపు పక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామ ణిలో చోరీకి సంబంధించి శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిష యల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది. ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల అమ్మకాలు, రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

# ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న అనేక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని తెలిపారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆక్షేపించారు. ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన విపక్షం ఎన్ని విమర్శలు చేసినా.. తాము మరింత ముందుకు వెళ్తామన్నారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణి విజయవంతం చేసిన చిన్నారెడ్డి, దివ్యాదేవరాజన్‌కు భట్టి అభినందనలు తెలిపారు.

# అమిత్‌షాతో సిఎం చంద్రబాబు భేటీ



**న్యూఢిల్లీ,డిసెంబర్19:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు న్యూఢిల్లీ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. శుక్రవారం రాత్రి కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు బేటీ అయ్యారు. తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అమిత్ షాతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చిందని అమిత్ షాకు సీఎం వివరించారు. అలాగే రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలపై సైతం వీరు ప్రస్తావించినట్లు సమాచారం. అనంతరం క్రెడాయ్ నేషనల్ సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. ఎకనామిక్ టైమ్స్ సంస్థ ఆయనకు పురస్కారాన్ని ప్రకటించింది.

# జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీకుట్రలు చేస్తుంది

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ




**చర్చ, సత్తుపల్లి:** కమ్యూనిస్టు పార్టీల సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీల పొట్ట కొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ మరియు బిజెపి పార్టీ కుట్టలు చేస్తున్నారని అట్టి కుట్రలు అడ్డుకుంటామని ఉపాధి కూలీల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ హెచ్చరించారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వ్యవసాయ కూలీలకు పని గ్యారంటీ పథకంగా ఆనాటి యుపిఏ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీలు పోరాడి కూలీలకు చట్టం తీసుకొస్తే అట్టి చట్టానికి తూట్లు పొడిచి పని గ్యారంటీ పథకాన్ని తీసుకునేసి కూలీల ను ఉపాధి హామీ పనికి దూరం చేసే గతంలో పని అడిగిన 15 రోజుల్లో పని ఇవ్వాలని చట్టం ఉంది అదేవిధంగా గ్యారంటీగా వంద రోజులు కల్పించాలి అనే చట్టం ఉంది ఇట్టి చట్టానికి తూట్లు పొడిచి నేటి బిజెపి ప్రభుత్వం 125రోజులు పనులు కల్పిస్తామని అది ప్రభుత్వం ఇష్టానుసారం సాగుతుందని 60 రోజు హాలిడే గా ప్రకటించి ఉపాధి కూలీలను పనులకు దూరం చేసే కుట్రలకు తెరలైపోయిందని గతంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా పది శాతం ఉండగా కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇచ్చి ఈ పథకం కొనసాగించాలని చట్టం చేసిందని అటు చట్టాన్ని నేడు 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని చట్టంలో మార్పులు చేశారని ఇప్పటికే ఉపాధి హామీ కూలీలకు పనులు చేసి నిలబడుస్తున్న కూలి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రాల నిధులు మొత్తం కేంద్రం కాజేసి రాష్ట్రంపై భారం మోపి ఈ చట్టాన్ని నిర్వేదం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని దేశవ్యాప్తంగా కోట్లాదిమంది కూలీలు పనులు చేస్తూ పనులు లేని కాలంలో కూలీలకు ప్రభుత్వం పనులు కల్పించి కూలీలకు తిండి పెట్టే ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి మహాత్మా గాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని పేర్లు మార్చి వికాసి భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజానిక మిషన్ గ్రామీణ్ క్లుప్తంగా జి రామ్ జి పేరుతో పూర్తి%స్తుఝు% ఉపాధి హామీ పథకం లేకుండా చేయడం కోసం కుట్రసాగిస్తుందని ఈ కుట్రలో తిప్పికొడుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కానున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు ఈ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి ఉపాధి హామీ కూలీలు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు

# అన్నారుగూడెం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ ను సన్మానించిన సండ్ర

- అన్నారుగూడెం,బాలపేట గ్రామాలను సండ్రాకు బహుమానంగా అందించిన మాజీ ఎంపీపీ
- తన ప్రాతినిధ్య గ్రామాలలోమార్పును ప్రదర్శించారని మాజీ ఎంపీపీకి అభినందన



**చర్చ : తల్లాడ :** ప్రతిష్టాత్మకంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తల్లాడ మండల వ్యాప్తంగా విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు సన్మాన కార్యక్రమం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఆ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి గృహంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా అన్నారుగూడెం గ్రామం నుంచి సర్పంచిగా విజయం సాధించిన గొడ్ల ప్రభాకర్ ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. అదేవిధంగా బాలప్పపేట సర్పంచ్ కోసూరి ధనలక్ష్మిని, అన్నారుగూడెం వార్డ్ మెంబర్ శ్రీలతను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీ ఎన్నికల్లో తన ప్రాతినిధ్యం వహిస్తున్నా అన్నారు గూడెం,బాలపేట గ్రామాలలో మంచి నైపుణ్యతతో వ్యూహాత్మకంగా వ్యవహరించి రెండు గ్రామాలను విజయం వైపు నడిపించారు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అని అన్నారు.తన కృషికి పట్టుదలకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మీ రాజకీయ జీవితం పెంపొందాలని ఈ సందరరేగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు ఏ విషయంలోనైనా నా అండదండలు తప్పక ఉంటాయని ప్రతి ఒక్కరూ ప్రజలు మీకిచ్చిన అవకాశాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని ఈ సందరరేగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల
కార్యదర్శి దుగ్గిదేవర వెంకట్ లాల్,పార్టీ జోనల్ చైర్మన్ దిరిశాల దాసు రావు, నూతనంగా ఎన్నిక కాబడిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు, వార్డు మెంబర్స్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌లకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలిలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

- వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై ఎన్‌డిఎంఏ వీడియో కానారేన్స్ ద్వారా నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృషా? రావు, ఎన్‌డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మలతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కానారేన్స్ హాల్ నుండి పాల్గొన్నారు. ఈ సందరరేగా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్‌డిఎంఏ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు.త్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృషా? రావు మాట్లాడుతూ , ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు. వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు మరియు తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఇరిగేషన్ ఈజీ అర్జున్ రావు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు, డి సెక్షన్ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మెచ్చిన జిల్లా ఏజెన్సీ ఆసుపత్రి సేవలు

- ఏజెన్సీ లో స్ఫూర్తిదాయక సేవలు అందిస్తున్నారని మంత్రి దామోదర కితాబు
- డి సి హెచ్ ఎస్ డా.రవి బాబు, చర్ల ఆసుపత్రి సిబ్బందికి ప్రత్యేక ప్రశంస
- డి సి హెచ్ ఎస్ బృందాన్ని రాష్ట్ర సచివాలయానికి పిలిచి ప్రత్యేకంగా అభినందించినా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర, ప్రధాన కార్యదర్శి క్రిస్టినా




**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి జిల్లా లో ని ఏజెన్సీ ప్రాంతాల్లో టీవీవీపీ ఆసుపత్రులలో అదుతేమైన సేవలు అందిస్తున్నారని, సిబ్బంది చాలా అంకిత భావం తో మెరుగైన పనితీరు కనబరిచి, ఇతర జిల్లాలకి స్ఫూర్తి దాయకంగా సేవలు అందిస్తున్నారని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా భద్రాద్రి జిల్లా టీవీవీపీ ఆసుపత్రుల పనితీరు పై ప్రశంసలు కురిపించారు. డీ సి హెచ్ ఎస్ డా రవి బాబు తో పాటు చర్ల , మణుగూర్, భద్రాచలం, ఎల్లందు , అశ్వారావుపేట ఆసుపత్రుల సిబ్బంది ని సచివాలయానికి ఆహ్వానించి హెల్త్ సెక్రటరీ క్రిస్టినా తో కలిసి జ్ఞాపికలు అందించి అభినందనలు తెలియజేశారు.చర్ల లాంటి మారుమూల ప్రాంతంలో లో సైతం అందుబాటులో ఉన్న వసతులతో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, చర్ల స్ఫూర్తితో ఇతర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో సైతం ఇదే తరహా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకోనిరావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల చర్ల ఆసుపత్రిలో లో వైద్య సదుపాయాల పై జాతీయ పత్రికలో ప్రధాన శీర్షికల్లో ప్రచురించిన వార్తల ఆధారంగా మంత్రి భద్రాద్రి ఏజెన్సీ లోని ఆసుపత్రుల సేవలపై స్పందించారు.

ఆసుపత్రుల సూపరిం టెండ్లు వారి సిబ్బంది చాలా కష్టపడి నిబద్ధత తో పనిచేస్తు న్నారని, జిల్లాలోని నలుమూలల ఆసుపత్రుల బాగా అభివృద్ధి చెందాయని, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ ఎన్నో సవాళ్లని ఎదుర్కొని జిల్లా లోని అన్ని ఆసుపత్రులను ప్రైవేట్ ఆసుపత్రులకు
దీటుగా సేవలు అందించే దిశగా కృషి చేసి ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకి నమ్మకం కలిగేలా చేసిన జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ జి రవి బాబు ని ప్రత్యేకంగా అభినందించారు.

## రామన్నగూడెంలో గ్రామంలో ఘనంగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



**చర్చ:- అశ్వారావుపేట :** అశ్వారావుపేట మండలం లోని మారుమూల గిరిజన గ్రామమైన రామన్నగూడెం గ్రామపంచాయతీ గ్రామంలో ఉన్నటువంటి సియోను ప్రార్థన మందిరం లో గురువారం రాత్రి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా గ్రామంలో గల ప్రార్థనా మందిరాన్ని రంగులతో అలంకరించారు. ఈ క్రమంలో ముందస్తుగా నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలను రామన్న గూడెం పండు వారి గూడెం నాగుల పంపు దిబ్బ గూడెం అల్లిగూడెం గ్రామాలకు సంబంధించిన సంఘస్తులు విశ్వాసుల ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు మందిరంలో కొవ్వొత్తుల వెలుగులతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రీస్తు గీతాలు ఆలపించారు ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సున్నం సియోను కుమార్ పాస్టర్ పీటర్ రాజు మండల పిలోషిప్ అధ్యక్షుడు చంద్రం సెక్రెటరీ దేవదాస్.జాన్ రాజు ఇరీమియా దేవదాస్ నెహ్రూ గంగానగూడెం సియోన్ కుమార్ ములకలపల్లి రాజు. రాందాస్ .రాజు .సియోన్ యూత్ పాటు సంఘ పెద్దలు గ్రామస్తులు పెద్ద ఎత్తున యువత ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు

## హెూటల్స్ పై తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్



**చర్చ: వైరా :** ఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు ప్రత్యేక అధికారి ఆదేశానుసారం పురపాలక సంఘ పరిధిలోని హెూటలు మరియు రెస్టారెంట్లలో మున్సిపల్ కమీషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, హెూటల్ యాజమానులకు పరిశుభ్రంగా ఉంచడంతోపాటు నాణ్యమైన మెటీరియల్స్ వాడాలని సూచనలు ఇవ్వడం జరిగింది, ప్లాస్టిక్ కవర్లు వాడిన, ఆహార పదార్థాలు నాణ్యత పాటించని వారికి జరిమానా విధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ . వీరన్న, ఎన్విరాంన్మెంటల్ ఇంజనీర్ వెంకట్రావు, మునిసిపల్ సిబ్బంది. నాగరాజు, గోపాల్ రావు, ప్రేమ్, పాల్గొన్నారు.

## సర్పంచ్ జవ్వాజి అశ్విని సన్మానించిన పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు



**చర్చ: వైరా :** వైరా మండలం తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు శుక్రవారం వైరాలో పిసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావును మర్యాదపూర్వక కలి శారు. ఈ సందరరేగా కట్ల రంగారావు నూతన సర్పంచ్ అశ్వినికి శాలువాతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపి
గ్రామప ంచా య తీని అభివృద్ధి పథంలో ముందుకు నడ`పా లని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంపాటి శేషగిరి, కట్ల నాగరాజు ,కట్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## అనిత క్రియేటివ్ వర్క్స్ ప్రెసెంట్స్






**చర్చ :- కరీంనగర్ :** సురేష్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్ పై.. కుమార్, నైనికఅనసూయ హీరో హీరోయిన్ గా నటించిన అల్లుడా మజాకా వెబ్ సిరీస్ టీజర్ ని గుడుంబా శంకర్ డైరెక్టర్ వీర శంకర్ గారి చేతుల మీదుగా రిలీజ్ చేయడం




జరిగింది..డైరెక్టర్ వీర శంకర్ గారు మాట్లాడుతూ.. అల్లుడా మజాకా టైటిల్ చాలా బాగుంది.. టీజర్ చూసాను చాలా బాగుంది... అత్త అల్లుడి కాన్సెప్ట్ తో వచ్చిన కంటెంట్ చాలా సక్సెస్ అయ్యాయి..డైరెక్టర్ అండ్ ఆర్టిస్ట్ గా చేస్తున్న %ఖూ% కుమార్ మా యూనియన్ మెంబర్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది... %ఖూ% కుమార్,నైనిక అనసూయలు కచ్చితంగా హిట్ కొడతారు అని తెలుస్తుంది...ఈ వెబ్ సిరీస్ ఒక యూనిట్ గా చేశారు అని తెలుస్తుంది... వాసువర్మ గారి కెమెరా అండ్ ఎడిటింగ్ చేశారు... మ్యూజిక్ సుజిత్ హాని చాలా బాగా చేశారు..అల్లుడా మజాకా సినిమా సక్సెస్ అయినట్టే..అల్లుడా మజాకా సిరీస్ కూడా మంచి సక్సెస్ అవ్వాలి అని మనసూర్తిగా కోరుకున్నాను..అల్లుడా మజాకా వెబ్ సిరీస్ లో చేసిన వాళు ్ళ వాసువర్మ, జ్యోతి, నవీన్, ఆశ, ప్రియా,నాగేష్, స్వామి నాయక్,అందరు చాలా బాగా చేశారాని తెలుస్తుంది.. దీనికి డి ఓ పి అండ్ ఎడిటర్ వాసువర్మ గారు,మ్యూజిక్ సుజిత్ హనిఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వేముల హేమంత్ గారు చేశారు... కుమార్, నైనిక అనసూయలకు ఇలాంటి మంచి ప్రాజెక్ట్స్ చేసి పెద్ద నటులు అవ్వాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను మీ వీర శంకర్..

## అల్లు రాఘవ రెడ్డి మెమోరియల్ టాలెంట్ టెస్ట్-2025





**చర్చ, సత్తుపల్లి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -కందుకూరు అమ ృతోత్సవాల సందర్భంగా 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-కందుకూరు పూర్వవిద్యార్థుల సంక్షేమ కమిటీచే 5 మండలాల స్థాయిలో (అశ్వారావుపేట, దమ్మపేట, పెనుబల్లి, సత్తుపల్లి మరియు వేంసూరు) ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించబడినది. మొత్తం 62 ప్రభుత్వ పాఠశాలలకు గాను 52 పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. సత్తుపల్లి పాత సెంటర్ ఉన్నతపాఠశాల నందు మండల విద్యాశాఖాధికారి ఎన్. రాజేశ్వరరావు ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శైలకుమారి, సంక్షేమ కమిటీ అధ్యక్షులు
బండి మురళీధర రెడ్డి, సభ్యులు ఒగ్గు దామోదర్ రెడ్డి,గోలి వర ప్రసాద రెడ్డి, వివిధ పాఠశాలల నుండి హాజరైన ఉపాధ్యాయులు గంద్ర శ్రీనివాసరెడ్డి, థామస్, రమేష్, సత్యనారాయణ రెడ్డి, సోమయ్య, చిట్టి కుమారి, రామక ృష?రెడ్డి పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం ఎల్సి డిసి కార్యక్రమం నందు పాల్గొన్న డాక్టర్ తుకారం రాథోడ్




**చర్చ, పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శుక్రవారం జరిగిన కుష' వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం యల్ సీ డీ సీ 2025 కార్యక్రమం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉల్వనూరు కేంద్రం పరిధిలోని బొల్లెరిగూడెం మరియు రాంనగర్ ప్రాంతంలో జరుగుతున్న సర్వేను పరిశీలించి, సంత ృప్తి వ్యక్త పరిచారు. స్వయంగా అనుమానిత కేసులను పరీక్షించి కుష' వ్యాధి గురించి వివరించారు. ఈ రెండు రోజుల సర్వే నందు 1407 మంది ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.60,360 ఇళ్లను ను సందర్శించి 2,14,474 మంది వ్యక్తులను పరీక్షించడం జరిగింది. వారిలో నుండి 510 మంది వ్యక్తులను అనుమానిత కేసులను నమోదు చేశారు. మరియు వారిలో 102మంది వ్యక్తులను పరీక్షలు చేసి కుష' రహిత వ్యక్తులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంను క్షుణంగా ప్రతి వ్యక్తి ని పరీక్షించాలని ఆశలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం నందు డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి , ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దేవేందర్ , డీపీఎంఓ లు మోహన్, క ృష? మూర్తి మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్శిటీ అథ్లెటిక్స్ లో ప్రియదర్శిని విద్యార్థి కి బంగారు పతకం



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :** డిసెంబర్ 19వ తేదీన వరంగల్ లో జరిగిన యూనివర్శిటీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి మలోత్ అఖిల్ అత్యం త ప్రతిభ కనబరిచి 1500 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం కైవసం చేసుకుని ఆలిండియా యూనివర్శిటీ పోట ీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాలోత్ అఖిల్ ను వారు అభినందిస్తూ ఆల్ ఇండియా స్థాయిలో బంగారు పతకం సాధించి కళాశాల కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ నయీం పాషా, వైస్ ప్రిన్సిపాల్ వివేక్, పీడీ కాశీమళ్ల రమేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై అవగాహన సదస్సు



**చర్చ: అక్కన్నపేట్ :** అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీలత రైతులకు ఫర్టిలైజర్ బుకింగ్(యూరియా బుకింగ్) పై అవగాహన సదస్సు నిర్వహించారు.రైతు ఫోన్ నెంబర్ ,పట్టాదారు పాసు పుస్తకం నెంబర్,విస్తీరం,వేసిన పంట వివరాలను పొందు పరచి యూరియా బస్తాలు ఎకరాల వారీగా పంటను ఆధారంగా మరియు విడతల వారీగా రైతులకు అందించడం జరుగుతుందన్నారు.బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్ గా ఉంటుందనీ ఉపయోగించకపోతే తర్వాత ఆ స్టాక్ ను తిరిగి సిస్టమ్ లో విడుదల చేయబడుతుందన్నారు .ఇలా బుకింగ్ చేయడం వల్ల గంటల తరబడి క్యూలో నిల్చోవాల్సిన అవసరం లేదు,రైతు సమయాన్ని ఆదా చేయవచ్చు.ఈ యాప్ రైతులకు చాలా ఉపయోగపడుతుందని శ్రీలత తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బొమ్మ శ్రీశైలం,బొమ్మ కొమురయ్య,యాదగిరి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల బండ నూతన సర్పంచ్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



**చర్చ:- అక్కన్నపేట్ :** మండలంలోని శుక్రవారం రోజున మాజీ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ మంచినీళ్ల బండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన నరెడ్ల కుమారస్వామిని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు ఆయనతోపాటు వార్డు సభ్యులను సన్మానించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివ ృద్ధికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం క ృషి చేయాలని పలు సూచనలు చేశారు.

## సర్పంచుల పాత్ర కీలకం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**చర్చ:-మానకొండూర్ :**గ్రామాల అభివ ృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలం రాజాపూర్ గ్రామ సర్పంచ్ (స్వతంత్ర) కొంకటి రవితోపాటు వార్డు సభ్యులు గాజుల మహేందర్, కుక్కల రాజమ్మ, రెడ్డి భారతి, మాతంగి వేణు తదితరులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాభివ ృద్ధి విషయంలో సర్పంచులు భేషజాలకు పోకుండా వార్డు సభ్యులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉన్నప్పుడే అభివ ృద్ధి సాధ్యపడుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీలో చేరికల ద్వారా వారంతా కాంగ్రెస్ కుటుంబంలో సభ్యులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. నూతన సర్పంచులు గ్రామాభివ ృద్ధి, మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక ద ృష్టి సారించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జట్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పార్టీ నాయకులు కుర్ర ఓదెలు, గుడిపాటి శ్రీనివాస్ రెడ్డి, గట్టు తిరుప తి, బండారు తిరుపతి, గొట్టె మధు, మధుకర్, గాజుల మహేశ్, రాయిని రమేశ్, జనగాం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క విద్యార్థి దంత సమస్యలతో బాధపడొద్దు..

- విద్యార్థులందరికీ దంత పరీక్షలు పక్కాగా నిర్వహించండి..
- అవసరమైన వారికి చికిత్స అందించండి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- కరీంనగర్ ప్రధాన ఆస్పత్రిలో దంత వైద్య చికిత్స తీరు పరిశీలన..





**చర్చ :-బ్యూరో కరీంనగర్ :**కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఏ ఒక్క విద్యార్థి దంత సమస్యలతో బాధపడకుండా చూడాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. జిల్లాలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక క్యాంపు నిర్వహించి విద్యార్థులందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. శుక్రవారం కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మంకమ్మ తోట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్యులు దంత వైద్య చికిత్స నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నుంచి వైద్య చికిత్స తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దంత వైద్యులు చేస్తున్న పరీక్షలను పర్యవేక్షించి విద్యార్థులతోనూ మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా అందిస్తున్న దంత వైద్య సేవలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో దంత వైద్యులు ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహిస్తూ విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో దాదాపు వైద్యుల బ ృందం 12 వేల మంది విద్యార్థులకు పరీక్షలు చేస్తున్నామని, ఇందులో దంత సమస్యలతో బాధపడుతున్న వారిని 1500 మందిని గుర్తించినట్లు తెలిపారు. ఈనెల 23 వరకు మొదటి విడత క్యాంపులను పూర్తిచేయాలని ఆదేశించారు. జనవరి ఫస్ట్ నుంచి రెండో విడత పరీక్షల నిర్వహణ ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఉచిత దంత వైద్య శిబిరాలను వైద్యులు నిర్వహిస్తున్నారని వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్పొరేట్ ప్రభుత్వ ఆసుపత్రులకు దీటుగా వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిపారు. దంత వైద్య పరీక్షలను పకడ్బంధిగా నిర్వహిస్తున్న వైద్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ జి వీరారెడ్డి, ఆర్ఎంవో నవీనా వైద్యులు రవి ప్రవీణ్, రణధీర్, ప్రవీణ్, రాజిరెడ్డి, మంగ, శరత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా రక్తదానం

- తలసేమియా పిల్లలు కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం
- లారీ యూనియన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శిబిరం ఏర్పాటు.
- 50 మంది రక్త దానంలో పాల్గొన్నారు. 7వ సారి రక్త దానం చేసిన 104 సిబ్బంది





**చర్చ : ప్రతినిధి కుక్కునూరు :**కుక్కునూరు డిసెంబర్ 19 : తలసేమియా పిల్లలు కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం సూార్తిదాయకం అని కుక్కునూరు తహశీల్దార్ రమేష్, ఎస్.ఐ రాజారెడ్డి కొనియాడారు. గురువారం లారీ యూనియన్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ది.లారీ,మినీ వ్యాన్,టాటాఏసీ ఓనర్స్డ్రైవర్స్ అసోసియేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కుక్కునూరు మండల కేంద్రంలో లారీ యూనియన్ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లారీ యూనియన్ అధ్యక్షులు గంజి రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో తహశీల్దార్ రమేష్,ఎస్.ఐ రాజారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లో రక్తదానం గొప్పదని అటువంటి కార్యక్రమం చేయడం చాల గొప్ప విషయం అని అన్నారు. ఖమ్మం ఎన్.జి.ఓ సంస్థ తలసేమియా వ్యాధితో ఇబ్బందులు పడుతున్న 400 మంది చిన్నారులకు ఉచితంగా సేవలు చేస్తున్నారని అభినందించారు. తల సేమియా వ్యాధితో ఇబ్బందులు పడుతున్న చిన్నారులకు యూనియన్ తరుపు సహకారం చెయ్యాలని మంచి ఉద్యేశంతో రక్త దానం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ శిబిరంలో 50 మంది స్వచందంగా పాల్గొని తమ రక్తాన్ని ఇచ్చారు అని, కాదా శ్లోక స్కూల్ లో కేరళ నుండి వచ్చి ఉపాధ్యాయులుగా సేవలు చేస్తున్న వారు రక్తాన్ని ఇవ్వడం అభినందనీయం అని కొనియాడారు. ఈ శిబిరంలో 104 ఉద్యోగి 7వ సారి రక్త దానం చేశారని, ఇటువంటి సేవలు భవిష్యత్ లో మరిన్ని ఎక్కువ చెయ్యాలని వారు అన్నారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షులు,కుక్కునూరు ఎంపీటీసీ ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) తలసేమియా పిల్లలకు భరోసా కోసం 5000 ఆర్ధిక సహకారం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, లారీ యూనియన్ కార్యదర్శి వలిపాషా, టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు,కుక్కునూరు మేజర్ పంచాయితీ ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి మోదంపరుపు వెంకన్నబాబు, టీడీపీ మండల నాయకులు రమణరాజు,గిరిజన సంఘం మండల కార్యదర్శి పట్ల లక్ష్మయ్య, కాక ఆనంద్, తలసేమియా, సికిన్ సెలిమియా ఆర్గనైజర్ నరేష్, వి.ఆర్.ఓ సాయి,నాగరాజు,రామక ృష? లారీ యూనియన్ నాయకులు,ఓగిరాల నాగరాజు,నిర్మల వెంకటేశ్వర్లు,కొప్పెర శ్రీను,కట్టబోయిన మహేష్, రాంబాబు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల అభినందన సభ

- 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించే దిక్కే లేదు...
- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఫైర్..





**చర్చ, సత్తుపల్లి:**ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్లకు అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ అభినందన సభకు ముఖ్య అతిథిగా సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ల అభినందన సభలో సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, కల్లూరు మండలంలోని 23 గ్రామపంచాయతీలకు గాను 12 పంచాయితీల్లో బి ఆర్ ఎస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు స ృష్టించినా నియోజకవర్గంలో సుమారు 40 శాతం మేర బి ఆర్ ఎస్ అభ్యర్థులే గెలిచారని అన్నారు.నిప్పు తొక్కిన కోతిలా సత్తుపల్లి ఎమ్మెల్యే పక్కన ఉన్న నాయకుడు రెచ్చిపోయాడు అంటూ తీవ్ర విమర్శలు చేసారు .ఇళ్లు రావు, రేషన్ కార్డులు రావు అంటూ ప్రజలను బెదిరించారని ఇదేనా రాజకీయం అంటూ ప్రశ్నించారు. రాయలసీమ ఫ్యాక్షన్ను తలపించే విధంగా ప్రవర్తిస్తూ అధికార దుర్వినియోగం చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు.బి ఆర్ ఎస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవలు అందించిందని, అయితే ప్రచార రథం ఎక్కి తమ అభ్యర్థి గెలిస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పిన వారు, ఎన్నికల అనంతరం గెలిచిన అభ్యర్థులను కూడా తమవాళ్లేనని చెప్పుకునే స్థాయికి దిగజారారని విమర్శించారు.జిల్లాలోనే కల్లూరు మండలంలో అత్యధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ సర్పంచ్లు గెలుపొందారని రాబోయే కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రణాళికను ఇప్పటి నుంచేప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే కల్లూరులో 50 పడకల ఆసుపత్రి ప్రారంభించే దిక్కులేదు అంటూ కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు.ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీ శ్రేణులు మొక్కవోని దీక్షతో పనిచేశారని ప్రశంసించిన సండ్ర రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో ఖచ్చితంగా గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బెదిరింపు రాజకీయాలు వీడి ప్రజాస్వామ్య పద్ధతిలో నడుచుకోవాలని ప్రత్యర్థులకు సూచించారు.

# ప్రజలను మెప్పించేవిధంగా మన పాలన సాగాలి

- నిస్వార్థమైన సేవ, పారదర్శక పాలన అందించాలి
- సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండా
- ఒంటరి పోరులో అనూహ్య విజయాలు
- వచ్చేవి ఏ ఎన్నికలైనా సిపిఐదే పై చేయి
- కొందరు మాటలు జారడం మనుకుంటే మంచిది
- కూనంనేని సాంబశివరావు





చర్చ, కొత్తగూడెం : గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ అజేయ శక్తిగా నిలిచిందని, అవాకులు చెవాకులు పేలిన వారి నోళ్లు ఒక్క సారిగా మూతపడ్డాయని, గెలిచిన సిపిఐ సర్పంచ్లు, వార్డు సభ్యులు నిస్వార్ధంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, వార్డుసభ్యుల అభినందన సభ శుక్రవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా విచ్చేసిన కూనంనేని మాట్లాడుతూ గెలిచిన సిపిఐ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయతీల్లోని గ్రామాల అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు.పోటా పోటీగా ఒంటరి పోరుకు దిగిన సిపిఐ జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్స్థానాలను మంచి మెజార్టీతో గెలుచుకుందని, అదే విధంగా 57 ఉపసర్పంచ్ పదవులు దక్కిం చుకోగా, 432 వార్డుల్లో ఎర్రజెండా రెపరెప లాడుతోందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీలను సైతం సిపిఐ ఖాతాలో వడ్డాయని తెలిపారు. తాము కాకలు తీరిని రాజకీయ పండితులం అని చెప్పుకునే వారి ప్రాంతాల్లో కూడా సిపిఐ దూసుకుపోయిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే సిపిఐకి అత్యధిక ఓట్లు పోలయ్యాయని చెప్పారు. ముగిసిన ఎన్నికల్లో సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కనీసం మద్దతు తెలపలేదని, కానీ సిపిఐ స్నేహధర్మాన్ని పాటిస్తూ గతంలో కాంగ్రెస్ నర్పంచ్లు ఉన్న స్థానాల్లో తాము పోటికి నిలుపలేదని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితూ దిగజారుడు రాజకీయాలు చేశారని, విలువలతో కూడుకున్న రాజకీయాలు, క్రమశిక్షణతో ఉన్న తాము తప్పిదాలకు తావివ్వలేదని చెప్పారు. కొందరు సిపిఐది ఏముందిలే, గత అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిపించాం, వాళ్లకు అంత సీన్ లేదంటూ అవాకులు చెవాకులు పేలారని, కానీ దిమ్మదిరిగే ఫలితాలు సొంత కావడంతో ఇప్పుడు వారు ఎక్కడున్నారో కూడా అంతు చిక్కడం లేదని యద్దేవా చేశారు. ఇప్పటికైనా మాటలు జారడం మానుకుని స్నేహ బంధాన్ని నిలుపుకుంటే మంచిదని హితవు పలికారు. త్వరలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ తర్వాత మున్సిపాలిటీ, కార్పోరేషన్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సిపిఐ దే పై చేయని, ఆ నాటి రాజకీయ పరిస్థితులు, ఆయా పార్టీల రాష్ట్ర పెద్దల నిర?యాల మేరకు కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు క ృంగిపోకుండా రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు మనోధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవ ర్గసభ్యులు సలిగంటి శ్రీనివాస్, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, వి.పూర?చందర్ రావు, మున్నా లక్ష్మికుమారి, కే సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, ఎస్ డి సలీం, చంద్ర నరేంద్ర కుమార్, వాసిరెడ్డి మురళి, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ముందస్తు అప్రమత్తతతోనే నష్టాన్ని నివారించవచ్చు..

- ఆ దిశగా ముందు జాగ్రత్తలు చేపట్టాలి..
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృషారావు







చర్చ:-బ్యూరో కరీంనగర్ :ముందస్తు అప్రమత్తత ద్వారా మాత్రమే విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృషా?రావు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ప్రక ృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల సమయంలో తీసుక్కవాల్సిన చర్యలపై సిఎస్ రామకృష రావు, జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి) అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు తగ్గించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని స్పష్టంచేశారు. పరిస్థితులను అంచనా వేయగలిగితే నష్టాలను తగ్గించగలుగుతామని వివరించారు. వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి అత్యంత కీలకమని అన్నారు. ఇందుకోసం అవసరమైన అన్ని సాధనాలు వినియోగించుకోవాలని సూచించారు. వైపరీత్యాల సమయంలో ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పని చేయాలని పేర్కొన్నారు. దాదాపు 35 శాఖలు సమన్వయంతో మెలగాలని తెలిపారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాలపై వాస్తవ సమాచారం ప్రజలకు చేరవేయాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమగు సేవలకు టోల్ ఫ్రీ నంబర్ల ఏర్పాటు ద్వారా సమాచారం ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు. రాష్ట్రంలోని ఎస్డిఆర్ఎఫ్ బ ృందాలకు ఎన్డిఆర్ఎఫ్ బ ృందాలు సహకారం అందిస్తాయని తెలిపారు. అవసరమైతే అత్యవసర సమయాల్లో హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవచ్చని అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం జాతీయ విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థ అధికారులు విపత్తు నివారణ చర్యలపై పలు అంశాలను కూలంకషంగా చర్చించారు.

ఈ వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా లోని రైతులకు ఎరువుల దుఖానా దారులకు యూరియా బుకింగ్ యాప్

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 20.12.2025 యూరియా బుకింగ్ ఆప్ ను ప్రయాగాత్మకముగా ప్రారంభించుట జరుగుతుంది.

రైతులు తమకు అవసరమైనప్పుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో వున్నా ఏ దుకాణము నుండి అయినా, యూరియా బుక్ చేసుకొనే అవకాశము ఉంటుంది. దీని కోసం ప్రభుత్వమూ ఒక ప్రత్యేక ఆప్ ను రూపొందించటం జరిగింది.ఈ విదానుము ద్వారా రైతులు ఇంటి వద్దే యూరియా బుక్ చేసుకొని డీలర్ వద్దకు వచ్చి తీసుకొని వెల్లవోచ్చు. ఈ అప్లికేషన్ ద్వారా రైతులు బారులుగా నిలబడి వేచి వుండా వాల్సిన అవసరము లేకుండా పోతుంది.ఈ ఆప్ యొక్క వినియోగము ఈ క్రింది విధముగా ఉండబోతుందిఈ విదానుము ద్వారా రైతులు ఇంటి వద్దే యూరియా బుక్ చేసుకొని డీలర్ వద్దకు వచ్చి తీసుకొని వెళ్ళావచ్చు.యూరియా (ఎరువు) బుకింగ్ అప్లికేషన్లో రైతులు / పౌరులు తమ మొబైల్ నంబర్ను ఉపయోగించి సులభంగా లాగిన్ కావచ్చు. జిల్లాలోని ప్రతి రిటైలర్ వద్ద ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా సంచుల వివరాలను ఎవరైనా ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు.పట్టా భూమి యజమానులు, పట్టాదారులు, నాన్-పట్టా / ఎన్డిఎస్ రైతులు మరియు కౌలు రైతులు మాత్రమే యూరియా బుకింగ్ చేయడానికి అర్హులు.

రైతు గుర్తింపు నిర్ధారణ కోసం మరియు బుకింగ్ భద్రత కోసం, పట్టా పాస్బుక్ (పిపిబి) కు లింక్ అయిన మొబైల్ నంబర్కు ఒకసారి ఉపయోగించే పాస్వర్డ్ (ఓటీపీ) పంపబడుతుంది.

రిటైలర్లు నివేదించిన రియల్-టైమ్ స్టాక్ ఆధారంగా రైతులు యూరియా సంచులను బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ విజయవంతంగా పూర్తయిన తరువాత, రైతుకు ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి (బుకింగ్ ఐడి) అందించబడుతుంది.

రైతు సాగు చేసిన భూమి విస్తీరా?న్ని ఆధారంగా చేసుకుని బుక్ చేసుకునే యూరియా సంచుల సంఖ్య ఆటోమేటిక్గా నిరయించబడుతుంది.సమర్థవంతమైన పంపిణీ కోసం, సాగు విస్తీరాన్ని బట్టి బుకింగ్ను వివిధ దశలుగా (స్పెల్స్) విభజించటం జరిగింది: 0 నుంచి 1 ఎకరం వరకు : 1 స్పెల్, 1 నుంచి 5 ఎకరాలు : 2 స్పెల్స్ (ప్రతి స్పెల్ కు మధ్య 15 రోజుల విరామం), 5 నుంచి 20 ఎకరాలు : 3 స్పెల్స్ (ప్రతి స్పెల్కు మధ్య 15 రోజుల విరామం),

20 ఎకరాలకు పైగా : 4 స్పెల్స్ (ప్రతి స్పెల్కు మధ్య 15 రోజుల విరామం), రైతులు తమ బుక్ చేసిన యూరియాను జిల్లాలోని ఏ అధీక ృత రిటైలర్ లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) నుండి అయినా కొనుగోలు చేసుకోవచ్చు.కేటాయించిన మొత్తం యూరియా సంచులను వివిధ రిటైలర్ల వద్ద నుంచి కూడా కొనుగోలు చేసే వెసులుబాటు ఉంది.(ఉదాహరణకు:

1 ఎకరానికి 3 సంచులు కేటాయించబడితే, మూడు వేర్వేరు రిటైలర్ల వద్ద ఒక్కో సంచి చొప్పున కొనుగోలు చేయవచ్చు.) ఒకసారి సాగు వివరాల ట్యాబ్లో భూమి విస్తీరాన్ని నమోదు చేసిన తరువాత, దానిని మార్చే అవకాశం ఉండదు.బుకింగ్ చేసిన తేదీ నుంచి 24 గంటల వరకు మాత్రమే బుకింగ్ చెల్లుబాటు అవుతుంది.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బీజేపీ హవా



- ఈటల చరిస్మా తో బీజేపీకి మెజారిటీ సర్పంచ్ స్థానాలు
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు

చర్చ, కరీంనగర్:- ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి తన సత్తాను చాటుకుందని, మెజార్టీ సర్పంచ్ స్థానాలు సాధించిందని, మరోసారి బిజెపికి తిరుగు లేదని నిరూపించుకుందని బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంటలో బీజేపీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు పెద్దఎత్తున ఘన విజయం సాధించారన్నారు. కొన్ని గ్రామాల్లో బీజేపీ మద్దతుతో కూడా సర్పంచులు గెలిచారని తెలిపారు. ముఖ్యంగా ఈటల రాజేందర్ కు హుజురాబాద్ నియోజకవర్గంతో ఉన్న అనుబంధంతో ఆయన సపోర్ట్ చేసిన అభ్యర్థులను ప్రజలు అధిక స్థానాల్లో గెలిపించి ఆశీర్వదించారని, హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఎల్లప్పుడూ ఈటల రాజేందర్ కి అండగా, బీజేపి వైపు వుంటారనడానికి సర్పంచ్ ఎన్నికల్లో వచ్చిన తీర్పే నిదర్శనమని బీజేపీ నాయకులు తెలిపారు. ఈటల రాజేందర్ పై హుజూరాబాద్ నియోజక వర్గ ప్రజలకు ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గెలిచిన సర్పంచులు గొప్పగా పనిచేయాలని కోరారు. ప్రతిపక్ష పార్టీలు పనికట్టుకని ఈటల రాజేందర్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు ఎక్కువ రోజులు నడవవని, ప్రజలు గమని స్తున్నారని మండిపడ్డారు. కొన్ని పత్రికలు, పెడ్ సోషల్ మీడియా సంస్థలు పని కట్టుకుని ఈటల పై విష ప్రచారాలు చేస్తున్నారన్నారు.

ఇది మంచి పద్ధతి కాదని, వాస్తవాలు తెలు సుకొని రాయాలని, అప్పుడే పత్రికల పట్ల ప్రజలకు విశ్వాసం కలుగుతుందని బీజేపీ నాయకులు సూచిం చారు. ఈ సమా వేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గా ఎన్నికైన దుబ్బాక రజిత రమేష్ కు ఘన సన్మానం



చర్చ :- కరీంనగర్ :జిల్లెల గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందిన దుబ్బాక రజిత రమేష్లను శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారులు జంగలపెల్లి కుమార్,
కెమసారం తిరుపతి,బిజిగిరి నవీన్ కుమార్ఘన సన్మానం చేయడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక రమేష్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తోపాటు బీసీ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని జిల్లెల గ్రామానికి చేసిన సేవలను గుర్తించి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు క ృతజ్ఞతలు తెలియజేశారు.రానున్న రోజుల్లో ప్రజలకు సేవ చేసి మారేని ఉన్నత పదవులు రావాల్సిందిగా కోరారు.

## మానవసేవే మాధవసేవ-అన్నదానం మహాదానం

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :మానవసేవే భగవంతుని సేవ అని ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దానిలో కొంత బీదవారికి సహాయం చేయాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని నటరాజ్ సెంటర్ లో శుక్రవారం పిత ృ అమావాస్య సందర్భంగా కొంతమంది దాతలు అన్నప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల మాట్లాడుతూ అన్నదానం మహాదానమని తోటి వారికి సహాయం చేస్తే భగవంతుని క ృప లభిస్తుందన్నారు.గత నాలుగు నెలలుగా ప్రతి పిత ృ అమావాస్య రోజు 300 బీదలకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులను కొత్వాల అభినందించారు. ఈ సందర్భంగా అయ్యగారికి స్వయంపాకం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, మానవసేవే మాధవసేవ కార్యక్రమా నిర్వాహకులు బ్రహ్మశ్రీ బండారు సత్యనారాయణ చారి, శ్రీనివాసాచారి, గుత్తా శివన్నారాయణ, తొర్లికొండ స త్యం, దాసరి రాజు,నరసింహారావు, వెంకటేశ్వరరెడ్డి, రామాచారి, వీరాచారి సభ్యులు పాల్గొన్నారు.

## అత్యధిక కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్
- జాతీయ లోక్ అదాలత్ పై కోర్ట్ కానిస్టేబుల్స్ తో సమీక్ష సమావేశం




చర్చ, కొత్తగూడెం లీగల్ సెల్ :డిసెంబర్ 21వ తారీకున జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని ఎస్ యూ కే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మీటింగ్ హాలులో కోర్ట్ కానిస్టేబుల్స్ లతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ అన్నారు. రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు మరియు ఇ -పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు క ృషి చేయాలని తెలిపారు.
కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం. రాజమల్లు, కోర్టు కానిస్టేబుల్స్, రామిశెట్టి రమేష్ పాల్గొన్నారు.

## ఆరుగురు మట్కా జూదరులను అరెస్టు చేసిన కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం మూడో పట్టణ పోలీసులు శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో మట్కా ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు.కొత్తగూడెం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్రాంచ్ వెనుకవైపు గల కూలీలైన్లో ఈ ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మూడో పటాన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ తెలిపారు. పట్టుబడిన వీరి వద్ద నుండి 14,170/- రూపాయల నగదున, 06 మొబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తుల వివరాలు1). ఊమ్మళ్ల దుర్గాప్రసాద్ లక్ష్మి నారాయణ, 32 సం,బిజినెస్, .కూలీ లైన్, కొత్తగూడెం.2). రాచర్ల రాజు లేటు రాజయ్య,36 సంవత్సరాలు,ఇస్త్రీ పని, లెనిన్ నగర్ మేదరబస్తి కొత్తగూడెం, 3) ఇందారపు పవన్ కుమార్ శ్రీనివాస్, 27 సం,కూలి, కూలీ లైన్, కొత్తగూడెం.4).మేకతోటి విజయకుమార్ రాజు, 32 సంవత్సరాలు,కూలి, కూలీ లైన్,కొత్తగూడెం.5) మనబోతుల రామ్ కుమార్ కోటి లింగం, 70 సంవత్సరాలు,రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, .హనుమన్ బస్తి,కొత్తగూడెం.6) వాగబోయిన రాము .భద్రయ్య, 54 సంవత్సరాలు,కూలీ, ప్యూన్ బస్తి,కొత్తగూడెం.ఎవరైనా మట్కా, బెట్టింగ్, పేకాట, కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేసి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక బ ృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ శివప్రసాద్ వెల్లడించారు.

## నాగార్జున డైరీ సెంటర్లో ఇన్సూరెన్స్ డబ్బులు అందజేత



చర్చ:- అక్కన్నపేట: మండలంలో :రామవరం గ్రామం నాగార్జున డైరీ సెంటర్ లో పాడి రైతు రిక్కల శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం చెందడం వలన అతని కుటుంబానికి నాగార్జున డైరీ ద్వారా చేసిన ఇన్సూరెన్స్ 40,000/- రూపాయలను ఈ రోజు అతని భార్య లక్ష్మీ ,కుమారులు సాయి కిరణ్ రెడ్డి రాజా శేఖర్ రెడ్డి కి అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి నాగార్జున డైరీ కృష్ణప్రసాద్ , డైరీ సుధాకర్ , ప్రోక్యుమెంట్ వెంకటస్వామి .
మరియు సూపర్వైజర్స్ చంద్రమౌళి మరియు సాంబ రాజు ఏజెంట్ ప్రకాశ్ రెడ్డి,పాలకేంద్రం సభ్యులైన నూతన సర్పంచ్ బొమ్మ శ్రీశై లం మరియు వార్డు సభ్యుడు పొన్న ప్రవీణ్ మరియుపాడి రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్థానిక ఎన్నికలలో రికౌంటింగ్ కొరకు పిర్యాదు



చర్చ:- అశ్వారావుపేట :ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు డిసెంబర్ 14, 2025న అశ్వారావుపేట నియోజకవర్గంలో జరిగిన పోలింగ్‌లో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓటింగ్ వివరాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ప్రకారం, అశ్వారావుపేట మండల పరిధిలోని కొన్ని పోలింగ్ బూత్‌లలో నమోదైన ఓట్ల సంఖ్య, అక్కడ ఉన్న ఓటర్ల సంఖ్యకు పొంతన లేకుండా ఉన్నట్లు పేర్కొన్నారు. బూత్ నంబర్లు 1618, 1619లలో నమోదైన ఓట్ల లెక్కలపై స్పష్టత లేదని ఫిర్యాదులో వివరించారు. అలాగే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం అసాధారణంగా నమోదైనట్లు పేర్కొంటూ, సంబంధిత రికార్డులు, ఫారమ్‌లు, ఓటర్ల జాబితాలను పరిశీలించాలని ఫిర్యాదుదారు కోరారు. పోలింగ్ సమయంలో విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది పాత్రపై కూడా విచారణ జరపాలని ఫిర్యాదులో కోరినట్లు సమాచారం. ఈ ఫిర్యాదును సంబంధిత ఎన్నికల అధికారులు స్వీకరించినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై పరిశీలన జరిపి, నివేదిక సమర్పించేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం.

## సర్పంచ్ హెూదా తో ప్రజలు మన్ననలు పొందాలి
## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



చర్చ, సత్తుపల్లి:నూతన సర్పంచ్ హెూదాతో గ్రామ ప్రజల మన్ననలు పొందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం సత్తుపల్లి మండలం పాకల గూడెం తుమ్మల గెస్ట్ హౌస్ లో నందు నూతనంగా గెలిచిన సర్పంచులు ఉప సర్పంచ్ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వపరంగా ఏ సహాయం కావాలన్నా మీకు నేను అండగా ఉంటా సర్పంచ్ లకు హామీ ఇచ్చారు మంత్రి తుమ్మల ఈ సందర్భంగా ప్రజలు నమ్మకంతో మిమ్మల్ని గెలిపించారని వారి ఆకాంక్షకు అనుగుణంగా పని చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు సూచనలు చేశారు సత్తుపల్లి మండల పరిధిలోని పాకల గూడెం తన వ్యవసాయ క్షేత్రంలో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులను మంత్రి తుమ్మల ఘనంగా సన్మానించారు మీ గ్రామాల అభివృద్ధి విషయంలో ప్రభుత్వపరంగా ఎలాంటి నిధులు కావాలన్నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తనకు రాజకీయ జన్మనిచ్చిన సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ముందు ఉండాలని అది తన ఆకాంక్ష కోరిక అని మంత్రి తుమ్మల తెలిపారు ప్రజల మనలను పొందుతే సుదీర్ఘకాలం రాజకీయాల్లో మనుగడ ఉంటుందని అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ తో పాటు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## నిరాశకు లోనైన కార్యకర్తలు, దివ్యాంగుల అవస్థలు
## కొత్తగూడెం క్లబ్‌లో సిపిఐ సర్పంచుల సన్మాన సభలో అవ్యవస్థ

**– తెలంగాణ దివ్యాంగుల సేవా సంస్థ వ్యవస్థాపకులు బీర రవీంద్రనాథ్**



చర్చ, కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో కొత్తగా గెలిచిన సిపిఐ సర్పంచుల సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే సభ ముగిసిన అనంతరం భోజనాల ఏర్పాట్లలో ఏర్పడిన అవ్యవస్థలు కార్యక్రమానికి మచ్చతెచ్చాయి. సన్మాన సభ అనంతరం భోజనాల పంపిణీ సమయంలో తీవ్ర గందరగోళం నెలకొంది. ఆహ్వానితులైన పలువురు కార్యకర్తలకు భోజనాలు అందకపోవడంతో అసహనం వ్యక్తమైంది. ముఖ్యంగా దివ్యాంగులు సహా పలువురు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, చివరకు భోజనం లేకుండానే వెనుదిరిగిన సంఘటన అక్కడ ఉద్రిక్తతకు దారితీసింది.ఎన్నికల సమయంలో పార్టీ కోసం రాత్రింబవళ్లు శ్రమించిన కార్యకర్తలకు కనీస వసతులు కూడా కల్పించలేకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అవ్యవస్థలు పార్టీ ప్రతిష‘ను దెబ్బతీస్తాయని, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ ఘటనపై నిర్వాహకులు స్పందిస్తూ, అంచనాకు మించిన జనసమూహం రావడంతో భోజనాల కొరత ఏర్పడిందని తెలిపారు. ఇది ఉద్దేశపూర్వకంగా జరగలేదని, భవిష్యత్తులో ద
ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా మెరుగైన ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.మొత్తానికి, సిపిఐ సర్పంచుల సన్మాన సభలో చోటుచేసుకున్న ఈ ఘటన పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమాల నిర్వహణపై పునరాలోచన అవసరమనే అభిప్రాయం కార్యకర్తల నుంచి వ్యక్తమవుతోంది

# తిరుమలగిరిపై పచ్చదనంపై ప్రచారం

- భక్తులకు అవగాహన కల్పించిన నైనిక రజువా
- పలువురిచే ప్రశంసలు అందుకున్న ప్రకృతి హరితదీక్షకురాలు







చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:నిత్యం లోకనాయకుడి నామస్మరణతో మారుమ్రోగిపోయే తిరుమల కొండల్లో ప్రకృతిని కాపాడం దంటూ ప్రకృతి హరితదీక్షకురాలు నైనిక చేసిన వినూత్న ప్రచారానికి ప్రశంసలజల్లు కురుస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న నైనిక రజువా శ్రీనివాసుడి దర్శనార్థం తిరుమలకు చేరుకున్న సందర్భంగా అలిపిరి వద్ద నుంచి మెట్ల మార్గంలో నడుచుకుంటూ కొండపైకి చేరుకుంది. ఈ క్రమంలోనే వీపునకు మొక్కను తగిలించుకుని, ముఖానికి ఆక్సీజన్ మాస్క్ పెట్టుకుని... నేడు మనం మొక్కలను నాటి వాటిని సంరక్షించకపోతే భవిష్యత్తులో మనం ఇలా మొక్కలను వీపుకు తగిలించుకునే పరిస్థితి వస్తుందంటూ 3,550 మెట్లు ఎక్కి చేసిన వినూత్న ప్రచారానికి భక్తులనుంచి సానుకూల స్పందన లభించింది. మెట్లమార్గంలో అలిపిరి, హనుమాన్ ఆలయం, మోకాళ్ల పర్వతం ప్రాంతాల్లో భక్తులు నైనిక రజువా చేపట్టిన ప్రచార వివరాలను అడిగిమరీ తెలుసుకుని నైనిక చేసిన ప్రయత్నాన్ని అభినందించారు. భక్తులకు పచ్చదనం ప్రాధాన్యతను వివరిస్తూ, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించుకోవడం ఎంత అవసరమో వివరించింది. తిరుమల చేరుకున్న అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని పచ్చదనాన్ని పెంపొందించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేసింది. తిరుమల ప్రాంగణంలో స్వామివారి సన్నిధిలో మారేడు, సింధూరపు మొక్కలను నాటింది. చిన్న వయసులోనే పర్యావరణంపై చూపిన ఈ చైతన్యానికి భక్తులు, స్థానికులు ప్రశంసలు కురిపించారు.

**సైన్స్ ఫెయిర్, సీఎం సభలోనూ...**ఇటీవల సెయింట్ మేరీస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి 202526 సైన్స్‌ఫేర్‌లోనూ నైనిక రజువా తన ప్రదర్శనతో పలువురి ప్రశంసలు అందుకుంది. "మొక్కలు నాటకపోతే భవిష్యత్తులో మొక్కను వీపున మోయాల్సి వస్తుంది" అని చెప్తూ నైనిక చేసిన ప్రయత్నాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ నైనికను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా ఇటీవల పాల్వంచలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలోనూ నైనిక చేపట్టిన మొక్కల పరిరక్షణ ప్రచారం ప్రత్యేక గుర్తింపు పొందింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో మొక్కలు నాటాలని, వాటిని కాపాడుకోవాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నైనిక ధృఢ నిశ్చయంతో ఉంది. ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపకులు, మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీచే ప్రశంసలందుకున్న కొత్తగూడెం పట్టణానికి చెందిన సింగరేణిన్ మొక్కల రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక గత కొన్ని నెలలుగా ప్రత్యేక రోజులలో విరివిగా మొక్కలు నాటడం, మొక్కలను బహుమతిగా ఇవ్వడం చేపడుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన "ఏక్ పేడ్ మా కీ నామ్" కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని, సభలు, సమావేశాలు, పుట్టినరోజులు, పెళ్లిరోజు వంటి శుభకార్యక్రమాల్లో గిఫ్టుల స్థానంలో మొక్కలను బహుమతిగా ఇవ్వాలని ప్రచారం చేస్తోంది. ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, స్టీల్ గ్లాసులు, బాటిళ్లలో నీరు తాగితే ఆరోగ్యంగా ఉండొచ్చని ప్రజలకు అవగాహన కల్పిస్తోంది.

**మొక్కలు నాటితేనే భవిష్యత్తు పచ్చగా ఉంటుంది: నైనిక రజువా**

ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటండి.. నేడు మనం నాటే మొక్కలే భవిష్యత్తు తరాలకు పచ్చదనాన్ని, ఆక్సీజన్‌ను, నీడను, ఇతర వనరులను అందిస్తుంది. నేటి బాల బాలికలు ఎదిగేసరికి ప్రకృతి అంతా నాశనమై ఆక్సీజన్ కూడా దొరకని పరిస్థితి ఉంటుంది. మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా ఆ మొక్కను సంరక్షించే బాధ్యత కూడా తీసుకుంటేనే
ఆ మొక్క కాస్తా మహావృక్షం కాగలదు. ఎవరికివారు స్వచ్ఛందంగా నెలలో ఒక్క రోజైనా మొక్కలు నాటడానికి సమయం కేటాయించుకోవాలని నా విన్నపం.

# మంత్రి తుమ్మల కి టీ డబ్ల్యూజే ఎఫ్ ఆహ్వానం

- 20న ఖమ్మం జిల్లా 3వ మహాసభలకు కచ్చితంగా హాజరవుతానని హామీ
- ఆహ్వానపత్రికను అందజేసిన టీడబ్ల్యూజేఎఫ్ బృందం
- రాష్ట్ర నాయకులు దయానంద్ కు సైతం ఆహ్వానపత్రిక





చర్చ, సత్తుపల్లి:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో 20వ తేదీ శనివారం నిర్వహించే యూనియన్ జిల్లా మహాసభలకు కచ్చితంగా హాజరవుతానని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సంఘం నేతలకు హామీనిచ్చారు. గండుగులపల్లి లోని మంత్రి నివాసం క్యాంపు కార్యాలయంలో యూనియన్ నేతలు మంత్రికి శుక్రవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికలో భాగంగా పేర్కొన్న జర్నలిస్టుల డిమాండ్లను పరిశీలించారు.అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో జర్నలిస్టుల కుటుంబాలకు పూర్తి స్థాయి ఉచిత వైద్యం అందించాలని, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని... ఇలా పలు రకాల డిమాండ్లను టీడబ్ల్యూజేఎఫ్ ఆహ్వానపత్రికలో పొందుపరిచింది. వీటిపై మహాసభల సందర్భంగా స్పష్టమైన ప్రకటన చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ బృందం కోరింది. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రిని ఆహ్వానించిన యూనియన్ బృందంలో జిల్లా టీ డబ్ల్యు జె ఎఫ్ నాయకులు స్వతంత్ర టీవీ బ్యూరో ఇంచార్జ్ అయ్యప్ప, టి డబ్ల్యు జె ఎఫ్ నాయకులు, సిహెచ్. బాలకృష్ణ?, స్వతంత్ర టీవీ సత్తుపల్లి రిపోర్టర్ సిహెచ్ గంగాధర్, చర్చ సత్తుపల్లి ఆర్సి ఇంచార్జ్ ఆనంద్, దిశ దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ కొత్తపల్లి సుధాకర్ రావు, టీ డబ్ల్యు జె ఎఫ్ యూనియన్ బాధ్యులు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో సిపిఎంను ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు

- స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఒంటరిపాటు చేయడంలో విజయం సాధించాము
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్




చర్చ, కొత్తగూడెం :మూడు విడతలుగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిపిఎం ను ఆదరించి గెలిపించిన ప్రజలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక మంచికంటి భవన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిలా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా ఎనబై నాలుగు పంచాయతీల్లో సిపిఎం విజయం సాధించిందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదిహేను సర్పంచులు, పద్దెనిమిది ఉప సర్పంచులు, నూట తొంబై ఒక్క వార్డు మెంబర్లు గెలిచారని తెలియజేశారు. డబ్బు మద్యం ఏరులై పారుతూ కుల సమీకరణలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో నిజాయితీగా సిపిఎం అభ్యర్థులను గెలిపించారని,కుల మత ధన రాజకీయాలు నడుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో సిపిఎం విజయం సాధించడం చారిత్రాత్మకమైనదని అన్నారు.గతం కంటే బలం పెరిగిందని అన్నారు.స్వల్ప తేడాతో కొన్ని పంచాయతీలు ఓడిపోయామని అన్నారు.ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని గ్రామాల అభివృద్ధికి సుపరిపాలన అందించడానికి ఉపయోగిస్తామని అన్నారు. బీజేపీని ఒంటరిపాటు చేయడంలో జిల్లాలో విజయం సాధించామని గ్రామాల్లో బీజేపీ ఎదుగుదలను నివారించగలిగామని అన్నారు.ప్రజల ఇచ్చిన తీర్పు వలన తమపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.ప్రజలకు జవాబుదారీగా గ్రామాల్లో పరిపాలన అందిస్తామని తెలిపారు.డబ్బు మద్యం కుల సమీకరణలను ఓడించి నిజాయితీగా సీపీఎంకు ఓటేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, ఎం జ్యోతి, ఎంబి నర్సారెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, కె బ్రహ్మాచారి,కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ,కొండపల్లి శ్రీధర్,ఎస్ ఏ నబీ, చిరంజీవి నాయుడు, సున్నం గంగ,పద్మ,మర్మం చంద్రయ్య, వీర్ల రమేష్, పిట్టల అర్జున్, గడ్డం స్వామి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల రైలులో అనుమానాస్పద మృతి

- గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు
- వివరాలు తెలిసినవారు సమాచారం ఇవ్వాలని జీఆర్పీ విజ్ఞప్తి



చర్చ, కొత్తగూడెం/ క్రైమ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ప్రయాణికుల రైలులో ఓ వ్యక్తి మృతి చెందడం కలకలం రేపింది. డిసెంబర్ 19, 2025 మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో విజయవాడ నుండి భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్‌కు వచ్చిన 67215 ప్యాసింజర్ రైలులో ప్రయాణిస్తున్న ఓ గుర్తుతెలియని మగ వ్యక్తి (వయసు సుమారు 40%--%45 సంవత్సరాలు) రైలు భోగిలో సీటుపై కూర్చున్న స్థితిలో అకస్మాత్తుగా కింద పడిపోయి, నోటిలో నుంచి నురగ వస్తూ అపస్మారక స్థితిలో కనిపించాడు.ఈ విషయాన్ని గమనించిన సహ ప్రయాణికులు వెంటనే ప్యాసింజర్ ట్రైన్ మేనేజర్ (గార్డు)కు సమాచారం అందించారు. ఆయన డిప్యూటీ ఎస్ఎస్, బీడీసీఆర్ స్టేషన్ మాస్టర్‌కు తెలియజేయగా, వారి సూచన మేరకు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకున్న వైద్య సిబ్బంది పల్స్ లేకపోవడంతో వ్యక్తి మృతి చెందినట్లు నిర్ధారించారు.అనంతరం జీఆర్పీ కానిస్టేబుల్ జె. అశోక్ మరియు ఆర్పీఎఫ్ ఏఎస్ఐ ప్రభాకర్ రావు కలిసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు తరలించగా, అక్కడ డాక్టర్ పరిశీలించి మృతి జరిగినట్లు ధృవీకరించారు.ఈ ఘటనపై డిప్యూటీ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు డోర్నకల్ జి ఆర్ పి ఎస్సై జె. సురేష్ కేసు నెంబర్ 52/2025, సెక్షన్ 194 బి ఎన్ ఎస్ ఎస్ కింద నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పోలీసుల వివరాల ప్రకారం, మృతుడి వద్ద ఉన్న బ్యాగ్‌లో లభించిన ఆధార్ జిరాక్స్ ఆధారంగా అతని పేరు పోతురాజు శ్రీను, చిరునామా స్వాతి స్కూల్ రోడ్, పాల్వంచగా పేర్కొనబడింది. అయితే ఇంకా అధికారికంగా గుర్తింపు నిర్ధారణ కాలేదని తెలిపారు.మృతుడి వేషధారణ:బ్లాక్ కలర్ టీ షర్ట్
బ్లూ రంగు ట్రాక్ ప్యాంట్ ఈ వ్యక్తి వివరాలు తెలిసిన వారు లేదా కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే ఫోన్ నెంబర్: 8712658606 కు సమాచారం ఇవ్వాలని జి ఆర్ పి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మైనర్ ని నిర్బంధించిన ఫారెస్ట్ రేంజర్






చర్చ:- అశ్వారావుపేట :ఫారెస్ట్ సిబ్బంది అత్యుత్సాహం వివాదాస్పదమైంది ఓ కేసుకు సంబంధించి విచారణలో తండ్రికి బదులు అతని కొడుకుని అదుపులోకి తీసుకుని 12 గంటలు నిర్బంధించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మారుజాతి చెట్లు నరుకుతున్న ఓ ఇద్దరిని రేంజర్ శ్రీనివాస్ అదుపులోకి తీసుకొని దమ్మపేట రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఇదే కేసులో అశ్వారావుపేట పట్టణానికి చెందిన మణి అనే పుల్లల వ్యాపారికి సంబంధం ఉందంటూ మణి ఇంటికి వచ్చిన ఫారెస్ట్ అధికారులు ఇంట్లో నిద్రిస్తున్న మణి కొడుకు సాయిని అదుపులోకి తీసుకుని అశ్వారావుపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించారు.బైక్ పై వస్తాను అని చెప్పినా వినకుండా కాలేజ్ లో చదువుకునే నన్ను ఓ నేరస్తుడిలా జీప్ లో తీసుకువెళ్లి నిర్బంధించారని, సుమారు 12 గంటల పాటు నిర్బంధించి భయభ్రాంతులకు గురి చేశారని, నువ్వు స్మగ్లర్ కొడుకువి అంటూ మాట్లాడటమే కాకుండా తన తల్లిని కూడా దూషించారని, మధ్యాహ్నం భోజనం కూడా పెట్టకుండా హింసించారని బాధితుడు సాయి వాపోయాడు.తన భర్త ఏదైనా తప్పు చేసి ఉంటే చట్టపరంగా ఏ చర్యలు అయినా తీసుకోవచ్చుని, కానీ ఇంటి వద్ద ఎవరూ లేకుండా వచ్చి పాలిటెక్నిక్ చదివే ఓ మైనర్ ని చేయని తప్పుకి నిర్బంధించడమేమిటని మణి భార్య రాజ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చదువుకునే పిల్లవాడిపై నిందలు వేసి నిర్బంధిస్తే మనస్థాపంతో పిల్లలు ఏదైనా అఘాయిత్యానికి పాల్పడితే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని, తప్పు చేసిన వాళ్ళని పట్టుకోకుండా మైనర్లపై ప్రతాపాలు ఏంటని స్థానికులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు చెన్నంశెట్టి రంగారావు హెచ్చరిక

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బెల్టు షాపుల అక్రమ దందాకు వ్యతిరేకంగా ప్రజల ఉగ్ర ఉద్యమం చేపడుతున్నాం



చర్చ,పాల్వంచ :జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపుల అక్రమ దందా హద్దులు దాటింది. ప్రభుత్వ వైన్ షాపుల్లో మద్యం ఎంఆర్పి ధరలకే విక్రయాలు జరుగుతున్నా, బెల్టు షాపులు మాత్రం ప్రతి కోటర్‌పై రూ.30 నుంచి రూ.40 వరకు అదనంగా వసూలు చేస్తూ ప్రజల రక్తం పీలుస్తున్నాయి. ఈ అక్రమ దోపిడీపై అధికార యంత్రాంగం మౌనం వహించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.బెల్టు షాపుల వల్ల గ్రామాల్లో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని, కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతున్నాయని మహిళలు, యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పేదలు, కార్మికులు తమ కష్టార్జితాన్ని బెల్టు షాపుల వద్ద వ ృథా చేయాల్సి వస్తుండటంతో కుటుంబ జీవనం ఛిన్నాభిన్నమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా ఒక్కటై ఉద్యమానికి శ్రీకారం త్వరలో చుట్టా బోతున్నారు.గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహిస్తూ, బెల్టు షాపుల మూసివేతకు డిమాండ్ చేస్తూ ర్యాలీలు, ధర్నాలు చేయడానికి సిద్ధమవుతున్నారు. మహిళా సంఘాలు,యువజన సంఘాలు ముందుండి ఉద్యమాన్ని నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు.

ఎంఆర్పికి మించి ఒక్క రూపాయి కూడా వసూలు చేయనివ్వం", "బెల్టున్ షాపులు కావాలా మా కుటుంబాలు కావాలా" అంటూ నినాదాలు మార్మోగుతున్నాయి.ప్రజల ఆగ్రహం రోజురోజుకీ పెరుగుతున్నా ఎక్సైజ్ శాఖ, పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.
అధికారుల మౌనమే బెల్టు షాపుల అక్రమాలకు రక్షణగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.తక్షణమే దాడులు నిర్వహించి బెల్టు షాపులను మూసివేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం.
జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, అవసరమైతే రాస్తారోకో,బంద్ వంటి కఠిన కార్యక్రమాలకు సిద్ధమవుతామని పాల్వంచ సంఘ నాయకులు హెచ్చరించారు .ఇది కేవలం మద్యం ధరల సమస్య కాదని, ప్రజలఏ జీవన హక్కుల కోసం సాగుతున్న పోరాటమని వారు ప్రకటించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖలు స్పందించి బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపాలని, లేనిపక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా ఉద్యమానికి కేంద్ర బిందువుగా మారుతుందని ప్రజలు హెచ్చరిస్తున్నారు

# విద్యను అందుకొని ప్రయోజకులు కావాలి

- ప్రెస్ క్లబ్ అద్యక్షుడు తోటమల్ల




చర్చ, చర్ల :విద్యార్థులు విద్యనందుకొని ప్రయోజకులు కావాలని ఇందుకు గాను ఇప్పటి నుండే ఖచ్చితమైన ప్రణాళిక రూపొందించుకోవాలని చర్ల ప్రెస్ క్లబ్ అద్యక్షుడు తోటమల్ల రమణమూర్తి అన్నారు. రమణమూర్తి – వెంకటరమణ దంపతుల ద్వితీయ కుమార్తె తోటమల్ల భవ్యశ్రీ జన్మదినం సందరరేగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం నిలయ విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు వాటర్ గీజర్, 50 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. ఈ సందరరేగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమణమూర్తి విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడాను. ప్రతి ఒక్కరూ చదువుపై ద ృష్టి సారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తాము ఏమి కావాలో చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేసించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చుని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తనకు ఎంతగానో ఆకట్టుకుందని అందుకే తమ కుమార్తె జన్మదినం సందర్భంగా వితరణలను అందచేసామన్నారు. వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత మాట్లాడుతూ జన్మదినం, ఇతర శుభ, అశుభ కార్యక్రమాల సందరరేగా డబ్బు వ ృధా చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడం అబినందనీయమని అన్నారు. వనవాసీ విద్యార్థులు శీతాకాలంలో చలికి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి గీజర్ ను అందచేయడం అబినందనీయమని అన్నారు. సంస్థ ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్ధిక సహకారం, ఇతర సౌకర్యాలను పొందదని కేవలం దాతల సహకారంతో నడుస్తుందని వెల్లడించారు. గిరిజనుల అభ్యున్నతి కొరకు సంస్థ దేశ వ్యాపితంగా విద్యార్ధి నిలయాలను నిర్వహిస్తోందని తెలిపారు. వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి క ృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై ద ృష్టిసారించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోనే వినయం విధేయత వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్థిరపడితే ఆకుటుంభం మొత్తం అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాము విద్యపై ద ృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం, అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్థకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష, ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, తోటమల్ల క ృష్ణ?రావు, కొంగూరి సత్యం, చిట్టిమల్ల మురళీ పాల్గొన్నారు.

# సీఎన్ ఏపీఎస్ ఒలింపియాడ్స్‌లో పాల్వంచ నారాయణ విద్యార్థుల జైత్రయాత్ర










చర్చ, పాల్వంచ:భారతదేశ వ్యాప్తంగా నిర్వహించిన సీఎన్ ఏపీఎస్ ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్వంచ నారాయణ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ చూపి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు.6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన 'ఓ' సిరీస్లో భాగంగా జరిగిన రీజనల్ ఒలింపియాడ్ ఇన్ మ్యాథమేటిక్స్ (ఆర్.ఓ.యం)లో స్థానిక నారాయణ స్కూల్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు.
ఈ పరీక్షల్లోటాప్ 25 ర్యాంకుల్లో మోహిత్ ఠాగూర్ (219097) 19వ ర్యాంకు,టాప్ 50లో జితేందర్ (219187) 40వ ర్యాంకు, టాప్ 100లో సాయి భవిష్య శ్రీ (219180), కుసువర? (219163), మౌలానా (219135) 91వ ర్యాంకు సాధించారు. మొత్తం ఐదుగురు విద్యార్థులు టాప్ 100లో నిలవడం విశేషం. పాల్వంచ నారాయణ బ్రాంచ్ నుంచి మొత్తం 138 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా, వారిలో ఐదుగురు జాతీయ స్థాయి ర్యాంకులు సాధించడం గర్వకారణమని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. 'ఓ' సిరీస్ విభాగంలో గణిత సబ్జెక్టుపై ఈ పరీక్ష నిర్వహించబడిందన్నారు.ఈ ఫలితాలు నారాయణ విద్యాసంస్థల నాణ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల నైపుణ్యాభివ ృద్ధికి ప్రతి సంవత్సరం సీఎన్ ఏపీఎస్ ఒలింపియాడ్స్ నిర్వహించటం ఎంతో ప్రాముఖ్యత కలిగినదన్నారు. 'ఓ' సిరీస్‌లో 3, 'ఐ' సిరీస్‌లో 5 పరీక్షలు ఉంటాయని తెలిపారు.ఈ విజయాలు సీఎన్ ఏపీఎస్ చరిత్రలో నారాయణకు ఒక సువర? ఘట్టంగా నిలిచాయని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు తెలిపారు. పోటీ పరీక్షల్లో విజయాల కోసం సీఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు అందిస్తున్నామని చెప్పారు.
ఈ సందరరేగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, క ృషి చేసిన ఉపాధ్యాయులు మరియు అధ్యాపకేతర సిబ్బందిని ఏజీఎం రాంకీ, ప్రిన్సిపాల్ పూరేటి నరసింహారావు ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయి:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్




చర్చ: రామగిరి: ప్రజాభిప్రాయ సేకరణ లో ప్రజలు లేవనెత్తిన సమస్యలు పరిష్కరించబడతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం రామగుండం బొగ్గు గని ప్రాజెక్టు పై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.
ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, రామగిరి మండలంలోని పన్నూరు, నాగేపల్లి, లద్నాపూర్, రత్నాపూర్ , బుధవారం పేట రామాయపల్లి, కమన్పూర్ మండలంలోని జూలపల్లి ములకలపల్లి వకీల్ పల్లి గ్రామాల సమీపంలో 4326 హెక్టార్ల విస్తీర?ంలో 21 మిలియన్ టన్నుల ఓపెన్ కాస్ట్ బొగ్గు మైనింగ్ కొరకు రూపొందించిన డిపిఆర్ పై ప్రజాభిప్రాయ సేకరణ స్వీకరిస్తున్నామని అన్నారు. రాబోయే 40 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తికి ఇబ్బందులు కలగకుండా, రామగుండంలో నూతనంగా ఏర్పాటు అయ్యే తెలంగాణ సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేసేందుకు ఉపయోగపడేలా ఈ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పనిచేస్తుందని అన్నారు. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పై ప్రజలు, వివిధ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు అందించిన అభ్యంతరాలు సూచనలు సలహాలను నమోదు చేసి పర్యావరణ మంత్రిత్వ శాఖ న్యూ డిల్లీ కి నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్.డి.ఓ. సురేష్ ,ఈఈ పొల్యూషన్ బోర్డు బిక్షపతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ లింకేజి రుణాలను మంజూరు చేస్తాం డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత



చర్చ, జగిత్యాల : అర్బన్ మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజి రుణాలు మంజూరు చేసేందుకు యుబీఐ సిద్ధంగా ఉందని అర్హులైన స్వయం సహాయక గ్రూపులు దరఖాస్తు చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రిజనల్ హెడ్ శ్రీలత అన్నారు. జగిత్యాలలో మెప్మా సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక గ్రూపుల లక్ష్యాలను చేరుకునేలా క ృషి చేసిన మెప్మా సిబ్బందిని శ్రీలత అభినందించారు. అనంతరం శ్రీలత మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణాలను అందిస్తూ ఆర్థిక పురోగతి కీ బ్యాంకుల ద్వారా క ృషి జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలోనే యూనియన్ బ్యాంక్ లోని పట్టణ పరిధిలోని సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులకు లింకేజి రుణాలను అందించేందుకు సిద్ధంగా ఉందని ఆయా గ్రూపులు ఈ నెల 24 లోగా దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహం అందించాలని కోరారు. అనంతరం ఎల్. డి. ఎం రాం కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో యు. బి. ఐ సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల సభ్యులు తమ లక్ష్యాలను చేరుకోవడంలో మెప్మా సిబ్బంది క ృషి అభినందనీయమన్నారు.
మెప్మా టీఎంసీ రజిత, ఆర్. పి లను అభినందించారు.
ఇట్టి బ్యాంకర్ల సమావేశానికి పట్టణములోని యూ బి ఐ బ్యాంకు మేనేజర్లు భైరవ్ నాథ్, విశాల్, ప్రీతం, ప్రశాంత్, మెప్మా ఆర్ పి లు, డిఈవో మమత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయండి

### సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణలో భూ నిర్వాసితుల డిమాండ్



చర్చ,రామగిరి:గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివ ృద్ధిని ముందుగా చేపట్టిన తరువాతే బొగ్గు గనుల విస్తరణ చేపట్టాలని భూ నిర్వాసిత గ్రామాల ప్రజలు స్పష్టం చేశారు. కోల్ మైన్స్ ప్రాజెక్ట్‌కు విస్తరణ కు సంబంధించి శుక్రవారం నిర్వహించిన ప్రజాభిప్రాయాల వెల్లడి కార్యక్రమంలో గ్రామస్తులు తమ అభిప్రాయాలను అధికారుల ఎదుట వెల్లడించారు.
ఈ సందరరేగా గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వైద్యం, విద్య వంటి మౌలిక వసతులు మెరుగుపరచాలని, భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, ఉపాధి హామీ కల్పించాలని ప్రజలు డిమాండ్ చేశారు. అభివ ృద్ధి పనులు పూర్తి చేయకుండా గనుల విస్తరణ చేపడితే గ్రామాల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు పర్యావరణ శాఖ, సింగరేణి అధికారులు పాల్గొన్నారు. ప్రజల అభిప్రాయాలను నమోదు చేసుకున్న అధికారులు, ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే ప్రాజెక్ట్ అమలు జరుగుతుందని తెలిపారు. గ్రామస్తుల సూచనలు, అభ్యంతరాలను ఉన్నతాధికారుల ద ృష్టికి తీసుకెళ్లి తగిన నిర?యం తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజాభిప్రాయాల వెల్లడి కార్యక్రమం ప్రశాంతంగా సాగగా, గ్రామ అభివ ృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి నిర?యాలు తీసుకోవాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా కోరారు.

## అందరి సహకారంతోనే పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగింపు

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చర్చ, జగిత్యాల: మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడం అందరి సహకారం తోనే సాధ్యమైందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను, సిబ్బందిని అభినందించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ అన్నారు. పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలు, ఎన్నికల నిబంధనల కచ్చితమైన అమలు ఎన్నికల విజయానికి దోహదపడ్డాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, విజయవంతంగా నిర్వహించినందుకు గాను జిల్లా అధికారులు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు2025 మూడు దశల్లో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా పూర్తైన సందరరేగా, కలెక్టర్ కు పుష్పగుఛరే అందజేసి క ృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నికలు విజయవంతం అయిన సందర్భంగా ఎన్నికల విధులు నిర్వర్తించిన అధికారులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్ కు పుష్ప గుచ్ఛం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్, జెడ్ పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిపివో రఘువరన్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, శిక్షణ అదనపు కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా అధికారులు మదన్ మోహన్, రేవంత్, కలెక్టరేట్ ఏవో హకీం, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో ఆధార్ సెంటర్ దోపిడీ

- ప్రశ్నిస్తే పాత్రికేయుడినే బెదిరిస్తున్న వైనం
- గిరిజనుల అమాయకత్వమే పెట్టుబడిగా అక్రమ వసూళ్లు
- నిబంధనలు గాలికి.. వసూళ్లే ధ్యేయం
- అధికారుల పర్యవేక్షణ లోపంతో నిర్వాహకుల ఇష్టారాజ్యం






**చర్చ డిసెంబర్ 19:ఏటూరు నాగారం :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ల నిర్వాహకులు సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత రుసుము మాత్రమే తీసుకోవాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం అడిగినంత ఇచ్చుకోక తప్పని పరిస్థితి నెలకొంది.అసలు ఏం జరుగుతోంది?
ఆధార్ కార్డులో బయోమెట్రిక్ అప్‌డేట్ లేదా వేలిముద్రల మార్పుల కోసం ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కేవలం 75 రూపాయలు మాత్రమే. కానీ, ఏటూరు నాగారంలోని ఆధార్ సెంటర్ల నిర్వాహకులు వద్ద నుంచి ఏకంగా 150 రూపాయల నుండి 200 రూపాయల వరకు వసూలు చేస్తున్నారు.

### గిరిజనుల అమాయకత్వమే ఆసరా

ఏజెన్సీ పరిధిలోని మారుమూల గ్రామాలనుండి వచ్చే గిరిజనులకు ప్రభుత్వ ధరల పట్ల అవగాహన లేకపోవడాన్ని నిర్వాహకులు అనుకూలంగా మార్చుకుంటున్నారు.
**రసీదుల మాయాజాలం:** ఎక్కువ మొత్తంలో డబ్బులు తీసుకుంటున్నప్పటికీ, కస్టమర్లకు ఇచ్చే రసీదులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన తక్కువ ధరనే ముద్రిస్తున్నారు.

### ప్రశ్నిస్తే నిర్లక్ష్యం

ఎవరైనా రేట్ల గురించి ప్రశ్నిస్తే, సర్వర్ ప్రాబ్లం ఉందని లేదా పని కాదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ములుగు జిల్లా ఏటూరు నాగారం ఆధార్ సెంటర్ లో 75 రు ఆన్లైన్లో చార్జెస్ అవుతే ఆధార్ అప్డేట్ ఒక కార్డుకి 150 నుండి 200 చొప్పున వసూలు చేస్తున్నారు. చర్చ న్యూస్ రిపోర్టర్ పాషా వివరణ అడిగితే ఆధార్ సెంటర్ యజమానురాలు పేయ్యల అనూష ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అంటూ ఏ అధికారి మమ్మల్ని ఏం చేయలేరంటూ మాట్లాడడం పలు అనుమానాలకు తావిస్తోంది.నాలుగు లక్షల 50 వేల రూపాయలు కట్టి అధర్ సెంటర్ తెచ్చు కున్నాము కరెంటు బిల్లు రిజెక్ట్ అయితే 50, 000 వేల రూపాయలు ఫైన్ పడతాయి కాబట్టి మేము కచ్చితంగా 150 రూపాయలు తీసుకుంటాము అని చెప్పి ఎవరికి చెప్తావో చెప్పుకోపో అని నీ ఇష్టం అని అంటుంది
తనని వివరణ అడగగా మీసేవ యజమాని అయిన భర్త శ్రీకాంత్ కి కాల్ చేసి స్థానిక రిపోర్టర్లు వివరణ అడుగుతున్నాడని అని చెప్పినప్పటికీ ఏమాత్రం జంకు లేకుండా సదరు విలేకరిపై మీరు చిల్లర వివరణ అడుగుతున్నారంటూ వ్యంగ్యంగా మాట్లాడుతున్నారు. ప్రశ్నించిన విలేకరిని చిల్లరగా మాట్లాడుతావని కించపరుస్తున్నారు
సాధారణ సాధారణ ప్రజలు పరిస్థితి ఏంటి?
'75 రూపాయలు తీసుకోవాల్సిన చోట 200 రూపాయలు అడుగుతున్నారు. మేము కష్టపడి సంపాదించే కూలీ డబ్బులు ఇలా ఆధార్ పేరుతో దోచుకోవడం అన్యాయం." ఒక బాధితుడి ఆవేదన.అధికారులు స్పందించాలి
కళ్లముందే అక్రమాలు జరుగుతున్నా జిల్లా యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరి స్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణమే ఉన్నతా ధికారులు స్పందించి ఏటూరున ాగారంలోని ఆధార్ సెంటర్లపై దాడులు నిర్వహిం చాలని, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న నిర్వాహకుల లైసెన్సులను రద్దు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హతమార్చి ఆత్మహత్య చిత్రీకరణ

**చర్చ, పాల్వంచ :**పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో డి ఎస్ పి సతీష్ విలేకరుల సమావేశం నిర్వహించారు, అయన మాట్లాడుతు పట్టణ పరిదిలోని వెంగళరావు కాలనీ కి చెందిన ధరవత్ హరినాద్ వయస్సు 39 సంవత్సరాలు, వెంగళరావు కాలనీ లో నివాసి అతను తేది 15.12.2025 తెల్లవారుజ ాముున సుమారు 02:00 గంటల సమయంలో, తన ఇంటి వెనుక భాగంలో స్లాబ్ కింద ఉన్న హుక్కు చీరతో ఉరి వేసుకుని అనుమానాస్పదంగా మరణించగా, మ ృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మ ృతుని భార్య శ ృతిలయ ములుగు జిల్లా, వాజేడు, వెంకటాపురం ఏరియాలో అటవీ శాఖలో బీట్ ఆఫీసర్‌గా ఉద్యోగం చేస్తోందిఅని.గతంలో ఆమె చర్ల ఏరియాలో డ్యూటీ చేస్తున్న సమయంలో, అదే ఏరియాకు చెందిన కౌశిక్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, వారి మధ్య అక్రమ సంబంధం ఉన్నట్లు ఆరోపణ ఉంది. ఈ విషయమై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ, భార్య ప్రవర్తనలో మార్పు రాలేదని, తన కొడుకు మ ృతికి తన కోడలు అయిన శ్రు తిలయ కారణం అయిఉంటుంది అని ఫిర్యాదు ఇవ్వగా అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,విచారణలో మ ృతుని భార్య అయిన శ ృతిలయ ను విచారించగా పొంతనలేని సమాదానాలు చెప్పగా అనుమానంతో పూర్తి విచారణ చేపట్టగా విచారణలో ఇది హత్య చేసి ఆత్మహత్యగా నాటకం చేసిన కేసుగా గుర్తించాము . మ ృతుడు ధరవత్ హరినాద్ (39 సం.) ను అతని భార్య దరావత్ శ్రుతిలయ (36 సం.), తన ప్రియుడు కొండా కౌశిక్ మరియు అతని స్నేహితులు మోహన్, భానులతో కలిసి హత్య చేసినట్లు ఒప్పుకుంది. మద్యం మత్తులో నిద్రిస్తున్న




భర్తను గొంతు నులిమి హతమార్చి, తరువాత ఎవరికి అనుమానం రాకుండా ఇంటి వెనుక భాగంలో స్లాబ్ హుక్కు ఉరి వేసుకోని ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు స ృష్టిచడం జరిగింది అని తెలిపారు

**నిందితులు:**

1)దరావత్ శ్రుతిలయ ధరవత్ హరినాద్, వయస్సు 36 సంవత్సరాలు, వ ృత్తి :ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, నివాసం వెంగళరావు కాలనీ, పాల్వంచ,
(ఈమె ప్రస్తుతం ములుగు జిల్లా, వెంకటాపురం డివిజన్, పెనుగోలు సెక్షన్, పెనుగోలు బీట్లో విధులు నిర్వహిస్తోంది)
2)కొండా కౌశిక్ వెంకటేశ్వర్లు(లేట్),31 సంవత్సరాలు,మాల,వ ృత్తి:ప్రెస్ రిపోర్టర్, లింగాపురం గ్రామం, చర్ల మండలం
3)చెన్నం మోహన్ రోషయ్య,32 సంవత్సరాలు, చర్ల ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎడ్జర్లపల్లి గ్రామం, వాజేడు మండలం,ములుగు జిల్లా
4)డేగల భాను శ్రీనివాస రావు,23 సంవత్సరాలు, రాయ ాన్నపేట,ఏటపాక ,అప్పుడు
ఈ కార్యక్రమం లో సతీష్
తో సీఐ సతీష్,పాటు %ంఐ% సుమన్, కళ్యాణి, జీవన్ పాల్గొన్నారు

## రెండు చెక్కు బౌన్స్ కేసుల్లో ఇద్దరికీ జైలు శిక్ష

**చర్చ, కొత్తగూడెం లీగల్ సెల్ :**కొత్తగూడెం పట్టణంలో నమోదైన రెండు వేర్వేరు చెక్కు బౌన్స్ కేసుల్లో ఇద్దరు నిందితులకు జైలు శిక్ష విధిస్తూ, కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవికుమార్ శుక్రవారం తీర్పు వెలు వరించారు.

**మొదటి కేసు వివరాలు ఇలా ఉన్నాయి:**

కొత్తగూడెం టౌన్ మేదర బస్తీకి చెందిన బ్రిజిలాల్ అగర్వాల్ మహాలక్ష్మి ట్రస్ట్ అండ్ క్రెడిట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీని నిర్వహిస్తున్నారు. ఈ సొసైటీ ద్వారా మధుర బస్తీకి చెందిన జంగం సత్యనారాయణ 2013 డిసెంబర్ 16న రూ.1,24,000 రుణంగా తీసుకుని, ప్రామిసరీ నోట్ మరియు గ్యారెంటీ అగ్రిమెంట్ రాసిచ్చినట్లు ఫిర్యాదు దారుడు పేర్కొన్నారు. నెలవారీగా రూ.5,000 చెల్లించాల్సి ఉండగా, డబ్బులు చెల్లించకపోవడంతో ఫిర్యాదు దారుడు డిమాండ్ చేయగా, 2017 అక్టోబర్ 10న రూ.1,17,330 విలువైన చెక్కును జంగం సత్యనారాయణ ఇచ్చినట్లు తెలిపారు. ఆ చెక్కును 2017 అక్టోబర్ 17న బ్యాంకులో జమ చేయగా బౌన్స్ అయ్యింది. అనంతరం లీగల్ నోటీసు ఇచ్చినప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలైంది.
సాక్షుల విచారణ అనంతరం నేరం ఎళీళీజువైనట్లు కోర్టు నిర్ధారించి, జంగం సత్యనారాయణకు ఆరు నెలల జైలు శిక్ష, రూ.5,000 జరిమానా విధించడంతో పాటు, రూ.1,95,000 నష్టపరిహారం ఫిర్యాదు దారునికి చెల్లించాలని తీర్పు ఇచ్చింది.

**రెండవ కేసులో:**

మేదర బస్తీకి చెందిన జీడి కుమార్ కూడా 2013 డిసెంబర్ 16న బ్రిజిలాల్ అగర్వాల్ వద్ద నుంచి రూ.1,24,000 నగదు తీసుకుని, ప్రామిసరీ నోట్ మరియు గ్యారెంటీ అగ్రిమెంట్ రాసిచ్చినట్లు ఫిర్యాదు దారుడు తెలిపారు. నెలవారీగా రూ.5,000 చెల్లించాల్సి ఉండగా, చెల్లింపులు నిలిపివేయడంతో డిమాండ్ చేయగా, 2015 అక్టోబర్ 10న రూ.1,11,930 విలువైన చెక్కును ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆ చెక్కును గణేష్ బస్తీ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో జమ చేయగా బౌన్స్ అయ్యింది. లీగల్ నోటీసు ఇచ్చినా స్పందన లేకపోవడంతో కోర్టులో ప్రైవేట్ ఫిర్యాదు దాఖలైంది.సాక్షుల విచారణ అనంతరం నేరం ఎళీళీజువైనట్లు తేలడంతో, జీడి కుమార్‌కు కూడా ఆరు నెలల జైలు శిక్ష, రూ.5,000 జరిమానా విధించి, రూ.1,95,000 నష్టపరిహారం ఫిర్యాదు దారునికి చెల్లించాలని కోర్టు ఆదేశించింది.ఈ తీర్పుతో చెక్కు బౌన్స్ కేసుల్లో చట్టపరమైన చర్యలు ఎంత కఠినంగా ఉంటాయో మరోసారి స్పష్టమైంది.

## మంత్రి సీతక్క ను మర్యాద పూర్వకంగా కలిసిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



- శాలువా తో సత్కరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్

**చర్చ డిసెంబర్ 19 ములుగు:** శుక్రవారం రోజున హైదరాబాద్ లోని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క నివాసం, ప్రజా భవన్ వద్ద ఈరోజు మంత్రి సీతక్క ను మర్యాద పూర్వకంగా గుమ్మడి సోమయ్య కలిశారు తనకు పంచాయతిరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గా అవకాశం కల్పించినందుకు శాలువా తో సత్కరించి స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక నుకలిసి నాకు ఈ అవకాశం కల్పించినందుకు మంత్రి సీతక్క గారికి అదేవిధంగా నాపైన నమ్మకం తో మీ చొరవ మరువలేనిదనీ ఈ బాధ్యత ను



అప్పగించినందుకు ధన్యవాదములు తెలిపి ఆయన ను శాలువా తో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య సత్కరించారు.
ఈ కార్యక్రమం లోమంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,జిల్లా కార్యదర్శి ఆకు పవన్, సీనియర్ నాయకులు.. మల్లూరు దేవస్థానం మాజీ చైర్మన్ చిట్యాల పురుషోత్తం, గంగినేని శేషగిరి, బట్టర్శెట్టి గౌతమ్,నిమ్మల రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు లో నూతన విధానం

- టిజీఎస్పీడిసియల్ సియండి
- ముషారఫ్ ఫరూఖి వెల్లడి

**చర్చ,హైదరాబాదు:**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు లో ఆధునిక పోల్ మౌంటెడ్ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు.
ఈ నూతన విధానం ద్వారా స్థల సమస్య గణనీయంగా తగ్గడంతో పాటు, ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాలు మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా మరియు అందంగా వుంటాయని తెలిపారు. అంతేకాకుండా నిర్వహణ, పర్యవేక్షణ పనులు కూడా మరింత సులభంగా నిర్వహించగలిగే అవకాశం ఉంటుందన్నారు.సాంప్రదాయంగా దిమ్మెల మీద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలంటే కనీసం 30,35 చదరపు అడుగుల స్థలం అవసరం అవుతుందని, కాంక్రిట్ దిమ్మెల నిర్మాణం మరియు క్యూరింగ్ ప్రక్రియకు సుమారు వారం రోజుల సమయం పడుతుందని సీఎండీ వివరించారు. అదనంగా హెచ్ జి ఫ్యూజ్ సెట్, డిస్ట్రిబ్యూషన్ బాక్స్, ఎబి స్విచ్ వంటి ఉపకరణాలను ప్రత్యేకంగా మరో పోల్ పై ఏర్పాటు చేయాల్సి రావడం వల్ల పవర్ ట్రాన్సఫార్మర్ దిమ్మె శుభ్రత లోపించి పోల్ చుట్టూ చెత్త పేరుకుపోయే అవకాశం ఉండటంతో నిర్వహణ పనులు సిబ్బందికి కష్టతరంగా మారుతున్నాయని తెలిపారు.
దీనికి ప్రత్యామ్నాయంగా అమలు చేస్తున్న ఆధునిక పోల్ మౌంటెడ్ విధానంలో, కేవలం 377 మిల్లీమీటర్ల వ్యాసార్థం కలిగిన 11 మీటర్ల గుండ్రటి పోల్‌పై 6 నుంచి 9 అడుగుల ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు పెర్కొన్నారు. ఫ్యూజ్ సెట్, డిస్ట్రిబ్యూషన్ బాక్స్, స్విచ్ వంటి అన్ని ఉపకరణాలను పోల్‌పైనే అమర్చేలా ప్రత్యేకంగా డిజైన్ చేయడం జరిగిందన్నారు. ఈ విధానంలో కేవలం ఒక్క రోజులోనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బకెట్ లాడర్ సహాయంతో కేవలం ఒక్క సిబ్బంది సులభంగా మరియు సురక్షితంగా నిర్వహణ పనులు చేపట్టగలడని తెలిపారు. భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్న కేబుల్స్‌ను కూడా ఈ పోల్ మౌంటెడ్ ట్రాన్స్‌ఫార్మర్లకు ఎంతో సులభంగా అనుసంధానం చేయవచ్చున్నారు.ప్రస్తుతం ఈ విధానంలో 63 కేవీఏ, 100 కేవీఏ, 160 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను 11 మీటర్ల ఎత్తు గల పోల్‌లపై ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఇవి ప్రధాన రహదారులపై రవాణాకు అనుకూలంగా ఉన్నప్పటికీ,







ఇరుకైన గల్లీల్లో రవాణా చేయడంలో కొంత ఇబ్బంది ఎదురవుతున్నదని చెప్పారు. ఈ సమస్యను అధిగమిం చేందుకు 9.5 మీటర్ల ఎత్తు గల తక్కువ ఎత్తైన పోల్‌లపై కూడా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని సీఎండీ తెలిపారు. అదేవిధంగా అధిక సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్లను కూడా ఈ విధానంలో ఏర్పాటు చేసే అవకాశాలపై పరిశీలన జరుగుతోందని వెల్లడించారు.ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 304 ప్రాంతాల్లో ఈ ఆధునిక పోల్ మౌంటెడ్ విధానంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు పనులు జరుగుతున్నాయని, ఇప్పటివరకు 100కి పైగా ట్రాన్స్‌ఫార్మర్లను ఈ విధానంలో విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంస్థ చేపడుతున్న 'కరెంటోళ్ల ప్రజాబాట' కార్యక్రమం ద్వారా ప్రజలకు ప్రమాదకరంగా లేదా రోడ్లపై అడ్డుగా ఉన్న డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి, రానున్న రోజుల్లో ఈ నూతన విధానాన్ని మరింత విస్త ృతంగా అమలు చేస్తామని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ తెలిపారు.ఈ నూతన విధానం ద్వారా విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆధునీకరణ, భద్రత మరియు విశ్వసనీయత మరింతగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

## డిసెంబర్ 23న జరిగే సింగరేణి వేడుకలను వేతనంతో కూడిన హాలిడేగా ప్రకటించాలి టీబీజీకేస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష

**చర్చ, సింగరేణి :**సింగరేణి వేడుకలకు ఎనిమిది లక్షల మెస్సి పది నిమిషాల ఈవెంట్ కోసం సింగరేణి నిధులు 10 కోట్లు సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం పండుగలా జరుపుకునే ఆవిరావే దినోత్సవ వేడుకలకు కేవలం ఎనిమిది లక్షలా టీబీజీకేస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుక ృష?.సింగరేణి ఉద్యోగులు ఘనంగా జరుపుకునే ఆవిరావే దినోత్సవ వేడుకలకు గతంలో 47 లక్షలు సింగరేణిలోని వివిధ ఏరియాలకు కేటాయిస్తే రేపు జరగబోయే ఆవిరావే దినోత్సవ వేడుకలకు కేవలం ఎనిమిది లక్షలు కేటాయించడం దారుణమన్నారు ఈ చర్య సింగరేణి కార్మికుల ఆత్మగౌరాన్ని దెబ్బతీయటమే అన్నారు.డీల్ ఆర్,సింగరేణి కార్మికులు ఉద్యోగులు కష్టపడి తమ చెమట చుక్కలను రక్తాన్ని ధార పోసి బొగ్గు వెలికి తీస్తే ఇప్పుడున్న ఈ ప్రభుత్వం కొంతమంది అధికారులు కార్మికుల సొమ్మును ఇష్టరీతిన కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విదంగా కేటాయిస్తూ కార్మికులు పండుగలా జరుపుకునే వేడుకలకు మాత్రం నిధులను కేటాయించకుండా కార్మికుల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు.మెస్సి వచ్చిన ఫుట్బాల్ కు 10 నిమిషాల ఆట కోసం పది కోట్ల స్పాన్సర్షిప్ చేసిన సింగరేణి యాజమాన్యం సివిల్ అభయహస్తం పేరిట కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు అదేవిధంగా సి




ఎస్ ఆర్, డి ఎం ఎఫ్ టి ఫండ్లను వందల కోట్ల రూపాయలను వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణాలు వీధిలైట్ల పేరుమీద కార్మిక ప్రాంతాల్లో కార్మికుల క్వార్టర్లలో ఖర్చు చేయాల్సిన నిధులను ప్రభుత్వం నేరుగా దుర్వినియోగం చేస్తుంది.ఈ సంవత్సరం 8 లక్షలు కేటాయించడం చూస్తే కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులతో పండుగల జరుపుకునే ఆవిరావే దినోత్సవ వేడుకలను మరిచిపోతున్నారు.కనీసం కొంతమంది ఉద్యోగులకు ఇచ్చే ఉత్తమ కార్మిక అవార్డులను కూడా ఇవ్వలేని పరిస్థితి దాపురించింది కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఒకపక్క వేతనం కూడిన హాలిడేగా ప్రకటించాలని అడుగుతుంటే ఇలా చేయడం కరెక్ట్ కాదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన ప్రశ్నిస్తున్నాం. ఈ రోజు సింగరేణి నిధులు ఎటు వెళుతున్నాయి కార్మికుల సంక్షేమం మరచి మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి నిధులను పక్కదారు పట్టిస్తు వ్యవహరిస్తున్న పద్ధతిని మార్చుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పక్షాన హెచ్చరిస్తున్నాం .వెంటనే గతంలో లాగా ప్రతి ఏరియాకు మూడు లక్షల చొప్పున సింగరేణి ఆవిరావే దినోత్సవ వేడుకలకు నిధులు కేటాయించి కార్మికులందరూ సంబరంగా జరుపుకునే విధంగా చేయాలని కోరుతున్నాం.

# ప్రభాకర్ రావు కస్టడీ పొడిగింపు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు పొడిగించింది సుప్రీం కోర్టు. డిసెంబర్ 25 వరకు కస్టోడియల్ విచారణ చేసేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. కాగా.. (గురువారం) ప్రభాకర్ రావు వారం రోజుల కస్టోడియల్ విచారణ పూర్తి అయిన విషయం తెలిసిందే. అయితే ట్యాపింగ్ కేసులో మరికొన్ని రోజులు విచారణ చేయాలని సుప్రీంకోర్టును సిట్ కోరింది. వారం రోజుల కస్టోడియల్ విచారణ రిపోర్ట్‌ను ఉన్నత న్యాయస్థానానికి సిట్ అందజేసింది.దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణను వారం రోజుల పాటు పొడిగింపుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 26న పోలీస్ కస్టడీ



నుంచి ప్రభాకర్ రావును విడుదల చేయాలని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు, అవసరమైన మందులు తీసుకునేందుకు ప్రభాకర్ రావుకు సుప్రీం కోర్టు అనుమతి ఇచ్చింది.కాగా.. కొత్త సిట్ ఏర్పాటుతో ట్యాపింగ్ కేసు మరింత వేగవంతంగా విచారణ జరిగే అవకాశం ఉంది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. సీపీ సజ్జనార్‌తో పాటు రామగుండం సీపీ అంబరి కిషోర్ ఝా కూడా సిట్‌లో ఉన్నారు. గతంలో వెస్ట్ జోన్ డీసీపీగా ఉన్న సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్ధిపేట సీపీ విజయ్ కుమార్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. మాదాపూర్ డీసీపీ రితి రాజ్, మహేశ్వరం డీసీపీ నారాయణ రెడ్డితో పాటు రవీందర్, వెంకట గిరి, కేఎస్ రావు, శ్రీధర్, నాగేందర్ రావుతో కొత్త సిట్ ఏర్పాటు అయ్యింది.

# సంక్షేమం పక్కనపెట్టి ఫుట్‌బాల్‌పై రూ.10 కోట్లు ఖర్చు

**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 19:** ఆదివాసులు, గిరిజనులపై సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క శ్వేతపత్రం విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ పాలనలో ఆదివాసులు, గిరిజనులకు ఏం చేశారో వెల్లడించాలన్నారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందులో కొత్త బొగ్గు బావులు మొదలు పెట్టాలని అన్నారు. సింగరేణి కార్మికులు సంక్షేమం కోసం కాకుండా సీఎం రేవంత్ ఫుట్ బాల్ కోసం పది కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో కొత్తగూడెంకు ప్రాధాన్యం లేదని విమర్శించారు. ఒక మంత్రి కొత్తగూడెంను దత్తత తీసుకోవాలని.. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు పెంచాలన్నారు.మణుగూరు ఓసీ 2 ప్రైవేటీకరణ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. సీతారామ



ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి జిల్లాలో పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రాలో విలీనమైన ఎటపాక పురుషోత్తమ పట్నం, గుండాల, పిచుకులపాడు, కన్నాయిగూడెం గ్రామాలను భద్రాచలంలో కలపాలన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఐదు గ్రామాలను భద్రాచలంలో కలపాలని ఏపీ సీఎం చంద్రబాబుకు కవిత విజ్ఞప్తి చేశారు. అలాగే అశ్వరావుపేట పెద్దవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు పూర్తి చేయాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి చేశారు. ప్రసాద్ స్కీంలో భద్రాచలం రామాలయానికి రెండు వందల కోట్లు నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి నిధులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. కొత్తగూడెంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. కొత్తగూడెం బైపాస్ రోడ్డు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆదివాసులు, గిరిజనులకు రిజర్వేషన్లు ఉన్నాయని వారిని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. సింగరేణి నిర్వాసిత గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కవిత డిమాండ్ చేశారు.

# ఐబొమ్మ నేరకథాచిత్రమ్‌లో ఎవరీ 'ప్రహ్లాద్ కుమార్' పోలీసులకు అంతుచిక్కని మిస్టరీ!

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన సినిమా పైరసీ వ్యవహారం కేసులో ఐబొమ్మ నిర్వాహకుడు ఇమంది రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మూడోసారి కస్టడీకి తీసుకున్నారు. మూడు కేసుల్లో నాలుగు రోజుల చొప్పున 12 రోజుల పాటు విచారించేందుకు నాంపల్లి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే చంచల్‌గూడ జైలులో ఉన్న రవిని గురువారం మధ్యాహ్నం సైబర్ క్రైమ్ పోలీసులు తమ కస్టడీకి తీసుకున్నారు. తొలి రోజు విచారణలో ప్రసాద్, ప్రహ్లాద్ అనే ఇద్దరి పేర్లు కీలకంగా మారాయి. ఏపీలోని విశాఖపట్నంనకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి రవికి పదో తరగతి స్నేహితుడని తేలింది. ఇటీవల ప్రసాద్‌ను విచారించిన పోలీసులు అతడు చెప్పిన వాంగ్మూలాన్ని నమోదు చేశారు.ఆ విషయంలో ఇంకా వీడని మిస్టరీ : సినిమాల అక్రమ పైరసీ వ్యవహారం కేసులో ఇమంది రవి గురించి పలు విషయాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, ప్రహ్లాద్ కుమార్ గురించి మాత్రం ఇంకా ఆచూకీ చిక్కలేదు. తొలిసారి పోలీసు కస్టడీలో రవిని ప్రశ్నించినప్పుడు అమీర్‌పేటలో కోచింగ్ తీసుకునే సమయంలో పరిచయం అయ్యాడని చెప్పాడు. రెండోసారి విచారణలో ఆయన ఎవరో తెలియదని తెలిపాడు. ప్రహ్లాద్ పేరుతోనే ఐబొమ్మ రవి ఆధార్, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సుతో పాటు కరీబియన్ దీవుల్లోని సెయింట్ కిట్స్ అండ్ నేవిస్ దేశ పౌరసత్వాన్ని తీసుకున్నట్లుగా తెలుస్తోంది. సినిమా పైరసీ వెబ్?సైట్? ఐబొమ్మను అతడి పేరుతోనే రిజిస్టర్ చేయించాడు.విచారణలో పలు ఆసక్తికర





విషయాలు వెలుగులోకి : ఇమంది రవిని పోలీసులు ఇప్పటికే పలుమార్లు కస్టడీలోకి తీసుకుని విచారించారు. ఈ సందర్భంగా పలు ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గత విచారణల్లో తాను చూపిస్తున్న సినిమా అవ్వడం కారణంగా ఐ-బొమ్మ అని పెట్టినట్లు తెలిపాడు. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టానని పోలీసుల విచారణలో పేర్కొన్నాడు. మరో వెబ్?సైట్ బప్పంకు ఐబొమ్మకు సుప్రీమ్ అనే అర్థం వచ్చేలా పెట్టినట్లుగా విచారణలో తెలిసింది.తాను అప్‌లోడ్ చేసిన సినిమాలన్నీ దాదాపు టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని పోలీసుల విచారణలో ఇమంది రవి స్పష్టం చేశాడు. మరికొన్ని సినిమాలు బయటి వ్యక్తుల నుంచి కొనుగోలు చేసినట్లుగా చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని అనుకున్నానని, అది డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు చెప్పాడు. కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పోలీసులు నిందితుడి నుంచి కీలక వివరాలు సేకరిస్తున్నారు. రవి నివాసంలో స్వాధీనం చేసుకున్న హార్డ్ డిస్క్‌లు, కంప్యూటర్లు, బ్యాంకు అకౌంట్ల వివరాలను అతని ఎదురుగా ఉంచి పోలీసులు గతంలో ప్రశ్నించినట్లుగా తెలిసింది.అసలేంటీ ఐబొమ్మ కేసు : కొత్తగా విడుదలైన సినిమాలు, వెబ్?సిరీస్?లను అక్రమంగా పైరసీ చేసి, ఐబొమ్మ వెబ్?సైట్?లో పెట్టారనేది ప్రధాన ఆరోపణ. దీనివల్ల సినీ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని చలనచిత్ర రంగ ప్రముఖులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే ఏపీలోని విశాఖపట్నానికి చెందిన రవిని అరెస్టు చేశారు. అతడి నుంచి పలు హార్డ్?డిస్క్?లు సహా, ల్యాప్?టాప్?లను స్వాధీనం చేసుకున్నారు. 21 వేల సినిమాలు ఇమంది రవి హార్డ్ డిస్క్‌లో ఉన్నట్లుగా సీపీ సజ్జనార్ కొద్ది రోజుల క్రితం? వెల్లడించారు. 1972లో విడుదలైన గాడ్‌ఫాదర్ నుంచి మొన్న వచ్చిన ఓజీ సినిమా వరకు అందులో ఉన్నాయని చెప్పారు. రూ.20 కోట్లు పైరసీ ద్వారా సంపాదించాడని ఓ ప్రెస్?మీట్?లో పోలీసులు తెలిపిన విషయం విదితమే. ఈ కేసులో పురోగతి సాధించేందుకు ఇమంది రవిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని పలు అంశాలపై ప్రశ్నిస్తున్నారు. విచారణలో మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది.

# మంత్రి పదవిపై కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు ఇన్నాళ్లు ఆగాను కచ్చితంగా వచ్చి తీరుతుంది

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లూ ఆ రెండు ఖాళీ మంత్రి పదవుల పైనే ఉన్నాయి. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. తన పట్ల అదృష్టం తలుపు తడితే త్వరలోనే మంత్రి పదవి వస్తుందని.. అప్పటి వరకు వేచి చూస్తానని ఆయన అనడం వెనుక అధిష్టానం నుండి ఏదైనా గ్రీన్ సిగ్నల్ వచ్చిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుండి ఇప్పటి వరకు రెండు సార్లు మంత్రి వర్గ విస్తరణ జరిగింది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం తెలంగాణ అసెంబ్లీ బలాన్ని బట్టి గరిష్టంగా 18 మంది మంత్రులు ఉండవచ్చు. మొదట సీఎంతో పాటు.. 11 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. దీంతో మొత్తం సంఖ్య 12 కి చేరింది. తర్వాత సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ముగ్గురు కొత్త మంత్రులను కేబినెట్‌లోకి తీసుకున్నారు. అందులో.. గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు దక్కాయి.ఆ తర్వాత మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ ను మంత్రిగా నియమించడంతో మంత్రివర్గ సంఖ్య



16 కి పెరిగింది. ప్రస్తుతం కేబినెట్‌లో ఇంకా రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ రెండు స్థానాల కోసం కాంగ్రెస్ పార్టీలో భారీ స్థాయిలో పోటీ నెలకొంది. రాజగోపాల్ రెడ్డి మొదటి నుంచీ ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఒకే కుటుంబం నుండి ఇద్దరు మంత్రులు ఉండకూడదనే వాదనను రాజగోపాల్ రెడ్డి తిప్పికొడుతున్నారు. క్రికెట్‌లో ఇర్ఫాన్ పఠాన్, యూసుఫ్ పఠాన్ ఇద్దరూ దేశం కోసం ఆడలేదా అని ప్రశ్నిస్తూ.. తన సోదరుడు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉన్నా తనకు పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన మాట ప్రకారం తనకు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అధిష్టానాన్ని కోరుతున్నారు. అయితే సామాజిక సమీకరణాలు, జిల్లాల వారీ ప్రాతినిధ్యం దృష్ట్యా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ రెండు స్థానాలను ఎవరితో భర్తీ చేస్తారనేది సస్పెన్స్‌గా మారింది. తెలంగాణ కేబినెట్‌లో ఇంకా మైనార్టీ వర్గానికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ ఉంది. అలాగే హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ వంటి జిల్లాల నుండి మంత్రులు లేరు.ముదిరాజ్ సామాజిక వర్గం నుండి వాకిటి శ్రీహరిని, మాల మరియు మాదిగ వర్గాల నుండి వివేక్, లక్ష్మణ్‌లను తీసుకోవడం ద్వారా ప్రభుత్వం అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి రెడ్డి సామాజిక వర్గానికి ఇస్తే.. మరొకటి మైనార్టీ లేదా మహిళా కోటాలో వెళ్లే అవకాశం కనిపిస్తోంది. రాజగోపాల్ రెడ్డి ధీమాను చూస్తుంటే.. తదుపరి విస్తరణలో ఖాయమనే ప్రచారం జరుగుతోంది. కానీ కాంగ్రెస్ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టమే మరి.

# ఆ ఐసిస్ ఉగ్రవాది ఆరుసార్లు హైదరాబాద్ వచ్చారు

**హైదరాబాద్:** ఆస్ట్రేలియా బాండీ బీచ్?లో కాల్పులకు తెగబడి పోలీసుల చేతుల్లో హతమైన ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా ఉగ్రవాది సాజిద్ అక్రమ్‌కు హైదరాబాద్‌తో సంబంధాలున్న సంగతి తెలిసిందే. అతను హైదరాబాద్ నగరంలోనే బీకామ్ వరకూ చదివారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డితెలిపారు. సాజిద్ అక్రమ్ 27 సంవత్సరాల కాలంలో ఆరుసార్లు మాత్రమే భారతదేశానికి వచ్చాడని వెల్లడించారు. 1998లో అక్రమ్ ఉపాధి కోసం ఆస్ట్రేలియా వెళ్లాడని.. ఆ తర్వాత అదే సంవత్సవరం యురోపియన్ కు చెందిన యువతి వెనెరా గ్రోసోని వివాహం చేసుకున్నాడని తెలిపారు.పెళ్లి అయిన అదే ఏడాది మ్నొదటిసారిగా భార్యతో కలిసి హైదరాబాద్ వచ్చాడని చెప్పారు. 2004లో ఓసారి, 2009 ఫిబ్రవరిలో మరోసారి నగరానికి వచ్చాడని డీజీపీ వెల్లడించారు. 2011 జూబ్లీ ప్రాపర్టీ సెటిల్మెంట్ ఇంకోసారి వచ్చాడని, 2016



మరోసారి ప్రాపర్టీ సెటిల్మెంట్ కోసం ఇక్కడికి వచ్చాడని చెప్పుకొచ్చారు. 2022 తల్లి, సోదరిని చూడటం కోసం నగరానికి డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. కాగా, ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియాతో సంబంధం ఉన్న తండ్రీకొడుకులు సాజిద్ అక్రమ్, నవీద్ అక్రమ్.. యూదులంతా బాండీ బీచ్?లో హునెక్కా పండుగ చేసుకుంటుండగా కాల్పులకు తెగబడ్డారు.ఈ కాల్పుల్లో 16 మంది మృతిచెందగా.. 36 మంది గాయపడ్డారు. పోలీసుల కాల్పుల్లో సాజిద్ అక్రమ్ అక్కడికక్కడే మృతిచెందగా.. అతని కుమారుడు నవీద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు నవీద్‌పై న్యూ సౌత్‌వేల్స్ పరిధిలోని బాండీ బీచ్ పోలీసులు మొత్తం 59 నేరాలకు పాల్పడినట్టు అభియోగాలు నమోదు చేశారు. వాటిలో 15 హత్యలు, ఓ ఉగ్రవాద చర్యకు సంబంధించిన కేసులు ఉన్నాయి.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్నారెడ్డిపై ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



**వనపర్తి :** పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆరోపణలు సంచలనంగా మారుతున్నాయి. పార్టీలో సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చిన్నారెడ్డి పై కాంగ్రెస్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చిన్నారెడ్డి వెన్నుపోటు రాజకీయాల వల్లే జిల్లాలో పార్టీకి నష్టం జరిగిందని శుక్రవారం మీడియా సమావేశంలో ఆరోపించారు.చిన్నారెడ్డితో పాట మరికొందరి నాయకులపై ఏఐసీసీ, పీసీసీ , క్రమశిక్షణ సంఘానికి ఫిర్యాదు చేస్తానని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన 51 గ్రామపంచాయతీ స్థానాలలో 15 నుంచి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వల్లే గెలుచుకుందని పేర్కొన్నారు. ఈ విషయమై ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తానని వివరించారు.ఎమ్మెల్యే గా తనపై , నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిపై కోపం ఉంటే ప్రత్యక్షంగా చూసుకోవాలని పరోక్షంగా చిన్నారెడ్డిని ఉదాహరిస్తూ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమని చెప్పుకుంటూ పార్టీకి ద్రోహం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు.

# కొల్లాపూర్ రేంజ్ అటవీ పరిధిలో పెద్దపులి జాడలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

**కొల్లాపూర్ :** కొల్లాపూర్ రేంజ్ సోమశిల సెక్షన్ సరిహద్దు గ్రామాలలోని ఎంగం పల్లి తండా గ్రామ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. సమాచారం అందిన వెంటనే జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారులు డీఎఫ్‌వో , ఎఫ్‌డీవో ఎఫ్ఆర్‌వో ఆదేశాల మేరకు కొల్లాపూర్ అటవీ శాఖ అధికా రులు రంగంలోకి దిగారు.ఎంగంపల్లి తండా గ్రామ పరిసర ప్రాంతాలు, వ్యవసాయ పొలాలు, అటవీ సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు



విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. ఈ పరిశీలన సమయంలో పొలాల్లో కనిపించిన పాదముద్రలు, ఇతర ఆనవాళ్లను సాంకేతికంగా పరిశీలించిన అనంతరం అవి పెద్దపులికి చెందిన జాడలేనని అటవీ శాఖ అధికారులు కాశన్న, ముజీబ్ ఘోరి నిర్ధారించారు.ఎంగంపల్లి తండాతో పాటు అటవీ సరిహద్దు గ్రామ సర్పంచ్ గోపి నాయక్ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చాటింపు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో పొలాల వద్ద ఒంటరిగా వెళ్లవద్దని, చిన్న పిల్లలను అటవీ ప్రాంతాల వైపు పంపవద్దని, గొర్లు, పశువులను కాపాడే సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పులి కనిపించినా లేదా అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరు కూడా పంట పొలాల్లో ఉచ్చుళ్లు గాని, కరెంట్ గాని పెడితే అటవీ చట్టం 1972 ప్రకారం 10 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుం దని తెలిపారు. ప్రజల భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ కొల్లాపూర్ రేంజ్ అధికారి మక్దూం హుస్సేన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శశి, నవీన్, చోటేపాషా, నాగమల్లి సిబ్బంది పాల్గొన్నారు.

# ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చెక్ పెట్టిన పోలీసులు



**హైదరాబాద్, డిసెంబర్ 19:** రాష్ట్రంలో గంజాయి సరఫరాను అడ్డుకునేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. గంజాయిని అమ్ముతున్నా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట గంజాయి సరఫరా జరుగుతూ పట్టుబడటం పోలీసులకు సవాల్‌గా మారింది. తాజాగా రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో భారీగా గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐటీ ఉద్యోగులే టార్గెట్‌గా గంజాయి సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు.. గంజాయి సరఫరా చేస్తున్న సోహెల్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద నుంచి 17 కేజీల గంజాయి, 2 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి గంజాయి తెచ్చి ఐటీ ఉద్యోగులకు నిందితుడు సోహెల్ సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో బయటపడింది. సోహెల్‌తో పాటు గంజాయి వినియోగించిన ఐదు మంది కన్స్యూమర్లను తీసుకున్నారు. కేసు నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో భారీ మోసానికి సైబర్ నేరగాళ్ల పన్నాగం

**నల్లగొండ సిటీ, డిసెంబర్ 19 :** డిజిటల్ అరెస్ట్ అంటూ బెదిరింపులకు గురిచేస్తూ రూ.18 లక్షలు తమ అకౌంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయాలి, లేదంటే మిమ్మల్ని అరెస్ట్ చేస్తామని భయభ్రాంతులకు గురిచేసిన కేసును నలగొండ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు వెంటనే స్పందించి బాధితుడి వద్ద నుండి నగదు బదిలీ కాకుండా కాపాడడం జరిగింది. నల్లగొండ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ పుచ్చకాయల దేవేందర్ రెడ్డి పేరుతో సైబర్ నేరగాళ్లు కొత్త సిమ్ తీసుకుని అతనికి ఫోన్ కాల్ చేశారు.



బెంగళూరులో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్నట్లు తప్పుడు ఆరోపణలు చేస్తూ అరెస్ట్ చేస్తున్నట్లు బెదిరించారు. అరెస్ట్ కాకుండా ఉండాలంటే తామిచ్చే అకౌంట్ నంబర్‌కు వెంటనే రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని డిమాండ్ చేశారు. వారి బెదిరింపులకు భయపడి బాధితుడు ప్రకాశం బజార్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్‌కి వెళ్లి రూ.18 లక్షలు డిపాజిట్ చేయాలని మేనేజర్‌ను కోరాడు.దీంతో అనుమానం వచ్చిన మేనేజర్ వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తక్షణమే సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, ఎస్ఐ విష్ణుకు మార్, సిబ్బంది అక్కడికి చేరుకుని దేవేందర్ రెడ్డిని విచారించగా జరిగిన సంఘటన తెలపగా అతడి కి వచ్చిన ఫోన్ కాల్ లిస్ట్‌ను పరిశీలించి సైబర్ నేరగాళ్లకు తిరిగి కాల్ చేసి ప్రశ్నించగా వారు తడప డుతూ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ డీఎస్పీ మాట్లాడుతూ.

## తిరుమల పరకామణి లెక్కింపుపై హైకోర్టు ఆదేశాలివే




**అమరావతి , డిసెంబర్ 19:** తిరుమల పరకామణి విషయంలో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కానుల లెక్కింపు ప్రక్రియను సమూలంగా ప్రక్షాళించాలని ధర్మాసనం ఆదేశించింది. పరకామణిలో చోరీకి సంబంధించి (శుక్రవారం) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణ సందర్భంగా టీటీడీకి హైకోర్టు ముఖ్య సూచనలు చేసింది. దొంగతనాలను అరికట్టేందుకు రెండు దశలలో సంస్కరణలు చేపట్టాలని సూచించింది. కానుకల లెక్కింపులో మానవ ప్రమేయాన్ని తగ్గించి ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అత్యాధునిక యంత్రాలను వినియోగించాలని టీటీడీకి స్పష్టీకరించింది.ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీకి ఆదేశించింది. హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఇరువురు న్యాయవాదులకు సూచించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించేందుకు ఏఐను ఉపయోగించడం, విలువైన లోహాలను వేరు చేసే అత్యాధునిక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.దీనిపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తుల , రిజిస్ట్రేషన్ల వివరాలను సీల్డ్ కవర్లో వారంలోపు తమ ముందు ఉంచాలని ఏసీబీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 26కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది.

## మంత్రి సీతక్క ను మర్యాద పూర్వకంగా కలిసిన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

### శాలువా తో సత్కరించిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్



**చర్చ డిసెంబర్ 19 ములుగు:** శుక్రవారం రోజున హైదరాబాద్ లోని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క నివాసం, ప్రజా భవన్ వద్ద ఈరోజు మంత్రి సీతక్క ను మర్యాద పూర్వకంగా గుమ్మడి సోమయ్య కలిశారు తనకు పంచాయతిరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గా అవకాశం



కల్పించినందుకు శాలువా తో సత్కరించి స్వీట్ తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక ను కలిసి నాకు ఈ అవకాశం కల్పించినందుకు మంత్రి సీతక్క గారికి అదేవిధంగా నాపైన నమ్మకం తో మీ చొరవ మరువలేనిదనీ ఈ బాధ్యత ను అప్పగించినందుకు ధన్యవాదములు తెలిపి ఆయన ను శాలువా తో పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ గుమ్మడి సోమయ్య సత్కరించారు. ఈ కార్యక్రమం లోమంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,జిల్లా కార్యదర్శి ఆకు పవన్, సీనియర్ నాయకులు.. మల్లూరు దేవస్థానం మాజీ చైర్మన్ చిట్యాల పురుషోత్తం, గంగినేని శేషగిరి, బట్టర్శెట్టి గౌతమ్,నిమ్మల రాంబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు...

## నంద్యాల విజయ పాల డైరీ వద్ద హై టెన్షన్




**నంద్యాల జిల్లా :** ముత్యాలపాడు గ్రామంలో జరిగిన సొసైటీ ఎన్నికల్లో భూమా విఖ్యాత్ రెడ్డి ఘన విజయం సాధించారు. అయితే, భూమా విఖ్యాత రెడ్డి డెయిరీకి ఉన్న అప్పును చెల్లించాలంటూ డిఫాల్టర్ నోటీసులు ఇచ్చింది వియజ పాల డెయిరీ యాజమాన్యం. దీనిపై వివరణ ఇవ్వడానికి డెయిరీ వద్దకు వచ్చారు విఖ్యాత్ రెడ్డి. కానీ అక్కడ డైరీ యాజమాన్యం కానీ, దానికి బాధ్యత వహి ంచే అధికారులు కానీ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో విఖ్యాత్ రెడ్డి ఆయన అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.డెయిరీకి తాను వస్తున్న విషయం తెలిసి కూడా యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విఖ్యాత్ రెడ్డి కోపంతో ఊగిపోయారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని డెయిరీ పరిసరాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది.

## రాజమండ్రికి లోకేష్ ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగిన మంత్రి



**రాజమహేంద్రవరం, డిసెంబర్ 19:** విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ (శుక్రవారం) రాజమండ్రి ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తన వద్దకు వచ్చిన మంత్రి ఆప్యాయంగా పలకరిస్తూ ఫోటోలు దిగారు. అనంతరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన లోకేష్‌కు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. బూరుగుపూడి, గాడాల గ్రామంలో మంత్రికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. రాజమండ్రి క్వారీ మార్కెట్ జంక్షన్ వద్దకు చేరుకున్న లోకేష్‌కు పార్టీ జెండాలు, డప్పులు, బాణా సంచాలతో పెద్ద ఎత్తున తెలుగు దేశం నేతలు, ప్రజలు స్వాగతం పలికారు. ఆపై లాలాచెరువు జంక్షన్‌లో కూడా మంత్రిని ఘన స్వాగతించారు టీడీపీ శ్రేణులు.ఇక జిల్లా పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను మంత్రి మొదలుపెట్టనున్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు నూతన భవనాలను లోకేష్ ప్రారంభించనున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. ఆపై ఆదికవి నన్నయ్య యూనివర్సిటీలో పలు నూతన భవనాలను ప్రారంభిస్తారుఅనంతరం రాజమండ్రిలోని చెరుకూరి వీర్రాజు సుబ్బలక్ష్మి కన్వెన్షన్ సెంటర్‌లో రాజమండ్రి, రాజానగరం నియోజకవర్గాల ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొననున్నారు. అలాగే రాజమండ్రి, రాజానగరం నియోజకవర్గాల కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు.

## తెలంగాణకు ఇచ్చినట్టే మాకు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం




**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం చంద్రబాబు కీలక భేటీ జరిగిందని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంచి చర్చ జరిగిందన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు కేంద్ర సహకారానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారన్నారు. 2011లో జారీ చేసిన పోలవరం స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశామని. స్టాప్ వర్క్ ఆర్డర్ ప్రస్తుతం 2026 నవంబర్ వరకు పొడిగించారని చెప్పారు. పోలవరం రైట్, లెఫ్ట్ మెయిన్ కెనాల్స్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కులకు పెంపు, అదనపు వ్యయాన్ని పోలవరం ప్రాజెక్టు ఖర్చులో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు మంత్రి తెలిపారు.గోదావరి జలాల పంపకాలపై వెంటనే ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశామన్నారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాన్ని అమలు చేయాలని కేంద్రాన్ని సీఎం కోరారన్నారు. వంశధార ట్రిబ్యునల్ 2021 తీర్పును వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. వంశధార తీర్పుతో నేరేడు బ్యారేజ్ నిర్మాణానికి అవకాశం ఉంటుందన్నారు. పోలవరం %-% నల్లమల సాగర్‌కు తక్షణ సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని కోరామని తెలిపారు. గోదావరిలో వృధాగా సముద్రంలో కలిసిపోతున్న వరద జలాల వినియోగమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లలో 1.53 లక్షల టీఎంసీల నీరు సముద్రంలో కలిసినట్టు వెల్లడించారు. గత 5 ఏళ్లలోనే 20,300 టీఎంసీల నీరు వృథా అయ్యిందని.. ఏటా సగటున 4,000 టీఎంసీల నీరు బంగాళాఖాతంలో కలుస్తోందని చెప్పారు.దిగువ రాష్ట్రంగా వరద నీటిని వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణలో చేపట్టిన కాళేశ్వరం , సీతారామ ప్రాజెక్టుకు ఎలా అనుమతులు ఇచ్చారో తమకు అలాగే అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఇచ్చిన అనుమతులే ఏపీకి కూడా వర్తించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. తెలంగాణలో ఉన్న రాజకీయ విభేదాల కారణంగానే తెలంగాణ ప్రభుత్వం కేసులు వేస్తుంది తప్ప వేరే అంశం అంటూ ఏమీ లేదన్నారు. సుప్రీంకోర్టులో తాము కూడా కెవిఎట్ పిటిషన్ దాఖలు చేశామన్నారు. వృథా నీటిని వినియోగించడం జాతీయ ప్రయోజనమని వ్యాఖ్యానించారు. తెలుగు రాష్ట్రాలు రెండూ బాగుండాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

## శబరిమలలో బంగారం చోరీ కేసు - ఈడీకి దర్యాప్తునకు కోర్టు ఆదేశం




**శబరిమల :** శబరిమల బంగారు చోరీ కేసులో కొల్లం విజిలెన్స్ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. బంగారు దోపిడీపై దర్యాప్తు చేయడానికి కొల్లం విజిలెన్స్ కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అనుమతి ఇచ్చింది. ఈ కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను ఈడీకి అప్పగించాలని కోర్టు ప్రత్యేక దర్యాప్తు బృందం ని ఆదేశించింది. ఇప్పటివరకు నమోదైన రెండు ఎఫ్ఐఆర్ కాపీలు, నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులు సహా ఇతర కీలక దస్త్రాలను ఈడీకి తక్షణమే ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.ఈ కేసులో ఈడీ త్వరలో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదుచేయనుందని తెలిసింది. శబరిమల ఆలయంలోని దేవుడి విగ్రహాల బంగారు తాపడం బరువులో వ్యత్యాసంపై దర్యాప్తు చేపట్టేందుకు కేరళ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సిట్ ఏడుగురిని అరెస్టు చేసింది. అయితే మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టేందుకు అనుమతించాలని కోరుతూ ఈడీ తొలుత కేరళ హైకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు సూచన మేరకు కొల్లాం విజిలెన్స్ కోర్టులో పిటిషన్ వేయగా, ఈడీ విజ్ఞప్తిని సిట్ వ్యతిరేకించింది. ఒకేసారి రెండూ కొనసాగడం దర్యాప్తును ప్రభావితం చేస్తాయని అభిప్రాయపడింది. సిట్ వాదనలను తిరస్కరించిన కొల్లాం విజిలెన్స్ కోర్టు, ఈడీ విచారణకు అనుమతిచ్చింది.

## ఆ అవార్డుతో జగన్ కడుపు మంట మరింత పెరిగింది: దేవినేని



**అమరావతి, డిసెంబర్ 19:** శాసనసభకు వెళ్లి ప్రశ్నించలేని జగన్... ఇవాళ లోక్ భవన్ ముందు పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఢిల్లీలో వైసీపీ ఎంపీలు చేసే నాటకాలు ఏంటో.. గల్లీలో జగన్ అబద్ధాలు ఏంటో అర్థం కావడం లేదన్నారు. మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తే బాగుంటుందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొందని తెలిపారు. వైసీపీ ఎంపీ గురుమూర్తి పీపీపీ విధానానికి అనుకూలంగా సంతకం చేశారని.. వైవీ సుబ్బారెడ్డి, మిగతా వైసీపీ ఎంపీలకు కేంద్ర ప్రభుత్వమే మొట్టి కాయలు పెట్టిందని అన్నారు. పార్లమెంటరీ స్థాయి సంఘం, నీతి ఆయోగ్ , న్యాయస్థానాలు సైతం పీపీపీ విధానం మేలని చెబుతున్నాయని తెలిపారు. పీపీపీ విధానంలో వైద్య కాలేజీలను పూర్తి చేసి వేల మంది పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తామని స్పష్టం చేశారు.ఆరోగ్య శ్రీ, 108,104 వ్యవస్థలు పీపీపీ విధానం ద్వారా నడపలేదా జగన్ అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ఆరోగ్రశ్రీ ద్వారా రూ. 6000 కోట్లు ఖర్చు చేశామని.. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.1000 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. రుషికొండను బోడి గుండు చేసి రూ.463 కోట్లు ఖర్చు చేశారని.. నిన్న ప్రెస్ మీట్‌లో రూ.230 కోట్లు ఖర్చు చేసినట్లు జగన్ అంటున్నారని మండిపడ్డారు. కేంద్ర క్యాబినెట్‌లో యోగాంధ్ర గురించి ప్రధాని మోదీ మెచ్చుకున్నారని.. ఈవెంట్ ఖర్చు రూ.60 కోట్లు.. దానిపై కూడా జగన్ అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పులివెందుల మెడికల్ కాలేజీకి రూ.481 కోట్లు ఖర్చు చేసిన జగన్.. పాడేరు, పార్వతీపురం కాలేజీలకు ఎందుకు ఖర్చు చేయలేదని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంగళగిరి ఎయిమ్స్‌కు 31 లక్షల ఓపీలు వచ్చాయని... వేల కొలది ఆపరేషన్లు జరిగాయన్నారు. జగన్ ఐదేళ్ల కాలంలో కేవలం 20 లక్షల ఓపీలు మాత్రమే వచ్చాయని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ఎకనామిక్ టైమ్స్ వారు ఇచ్చిన అవార్డుతో జగన్ మోహన్ రెడ్డికి కడుపు మంట మరింత పెరిగిందని... అందుకే పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. టీడీపీ ప్రభుత్వ హయంలో వైద్య రంగంలో 4వ స్థానంలో ఉన్న ఏపీ రాష్ట్రాన్ని జగన్ 10వ స్థానానికి తీసుకెళ్లారని విమర్శించారు. పరకామణి కేసు చిన్నది అనడంతో దేవాలయాలు, హిందువులపై జగన్ అభిప్రాయం ఏంటో అర్థమవుతోందన్నారు. చెడ్డీల కంపెనీ పక్క రాష్ట్రాలకు తరిమేసిన జగన్ గూగుల్ తీసుకొచ్చాడనటం హాస్యాస్పదమని మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

## ఈనెల 23న తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల :** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా ఈనెల 23న మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.ఈ సందర్భంగా 23వ తేదీన ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతో 22వ తేదీ సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేశారు. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు.ఇందులో భాగంగా ఉదయం 6 నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారని, ఈ కారణంగా అష్టదళ పాద పద్మారాధన సేవను రద్దు చేశామన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో హెడ్ మాస్టర్‌కే టోకరా




**గుంటూరు:** సాంకేతిక పరిజ్ఞానం పెరిగే కొద్దీ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు. విద్యావంతులే లక్ష్యంగా లక్షలు, కోట్లు కొట్టేస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ పేదలు, నిరక్షరాసులకు ఫోన్లు చేసి మోసాలకు పాల్పడేవారు. బ్యాంకు అధికారులమని చెప్పి అకౌంట్లలో సొత్తు కాజేసేవారు. అయితే, ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్టులు పెరిగిపోయాయి. పెద్దపెద్ద చదువులు చదివిన వారు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వంటి రాజకీయ నేతలూ, బిజినెస్ మ్యాన్లు ఈ డిజిటల్ అరెస్టుల బారిన పడుతున్నారు. ఏకంగా లక్షలు, కోట్లు పోగొట్టుకుంటున్నారు. నిందితులను పట్టుకోవడమూ కష్టం కావడంతో ఇటీవల ఈ తరహా నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అయితే, డిజిటల్ నేరస్తులకు ఎప్పటికప్పుడు చెక్ పెడుతున్న పోలీసులు.. వారి ఆట కట్టిస్తున్నారు. తాజాగా అటువంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా కాకుమాను పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పాఠశాల హెడ్ మాస్టర్‌ను బురిడీ కొట్టించారు సైబర్ నేరస్తులు. తాము సీఐడీ అధికారులమని ప్రధానోపాధ్యాయుడికి ఫోన్ చేసిన కేటుగాళ్లు.. హ్యూమన్ ట్రాఫికింగ్ కేసులో మీ పేరు ఉందంటూ ఆయనపై బెదిరింపులకు దిగారు. డిజిటల్ అరెస్టు చేయబోతున్నట్లు భయభ్రాంతులకు గురి చేశారు. అయోమయంలోకి నెట్టేసి ఆపై డబ్బులు డిమాండ్ చేశారు. అరెస్టు చేయకుండా ఉండాలంటే రూ.42లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెడ్ మాస్టర్ నుంచి చివరికి రూ.22లక్షలు దండుకున్నారు. ఈ మేరకు నగదును విశాఖపట్నానికి చెందిన ఇంద్రవస్థ హాస్పిటల్ డైరెక్టర్ అకౌంట్‌కి ట్రాన్స్ ఫర్ చేశారు ఉపాధ్యాయుడు. అయితే, తాను మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే కాకుమాను పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.కాల్ డేటా, నగదు ట్రాన్స్ ఫర్ అయిన వివరాల ఆధారంగా విచారణ ప్రారంభించారు. విచారణలో ఇంద్రవస్థ హాస్పిటల్ డైరెక్టర్ సురేశ్ నాయుడి ఖాతాకు నగదు బదిలీ అయినట్లు గుర్తించారు. అతన్ని విచారించగా.. కేటుగాళ్ల నుంచి 3 స్మార్ట్ ఫోన్లు, రూ.50వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నేరానికి పాల్పడిన ఇంద్రవస్థ హాస్పిటల్ అకౌంట్ కిట్‌ను సీజ్ చేసినట్లు వెల్లడించారు. డిజిటల్ అరెస్టులు అనేవి ఉండవని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అలాంటి కాల్స్ చేసి ఎవరైనా బెదిరింపులకు దిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. మోసాలకు గురై ఆర్థికంగా నష్టపోవద్దని హితవు పలికారు.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక

శనివారం,
డిసెంబర్ 20, 2025



# వైస్ కెప్టెన్ గిల్ ఎంపికపై ఉత్కంఠ

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. 2026 టీ20 ప్రపంచ కప్‌కు సమయం దగ్గరపడుతున్న వేళ, డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్‌ఇండియా తన అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుంటోంది. ఈ మెగా టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టు కూర్పు ఎలా ఉండబోతోంది ఎవరెవరికి ఛాన్స్ దక్కుతుంది అనే ప్రశ్నలకు రేపు సమాధానం దొరకనుంది. ముంబయిలోని బీసీసీఐ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం జరగబోయే అత్యంత కీలకమైన సమావేశంపై ఇప్పుడు అందరి ద ృష్టి పడింది. కేవలం ద్వైపాక్షిక సిరీస్ కోసమే కాకుండా, ప్రపంచ కప్‌ను ద ృష్టిలో ఉంచుకుని ఈ ఎంపిక జరగనుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే భారత సెలెక్టర్లు ముంబయిలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 20న జరగనున్న ఈ భేటీలో న్యూజిలాండ్‌తో జరగబోయే హోమ్ సిరీస్‌కు, అలాగే 2026 టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన జట్టును ఎంపిక చేయనున్నారు. ఈ సమావేశం అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్య నేరుగా ముంబయి చేరుకోనున్నాడు.సౌతాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే భారత సెలెక్టర్లు ముంబయిలో సమావేశం కానున్నారు. డిసెంబర్ 20న జరగనున్న ఈ భేటీలో న్యూజిలాండ్‌తో జరగబోయే హోమ్ సిరీస్‌కు, అలాగే 2026 టీ20 వరల్డ్ కప్‌కు సంబంధించిన జట్టును ఎంపిక



చేయనున్నారు. ఈ సమావేశం అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మీడియా ముందుకు వచ్చి వివరాలు వెల్లడించే అవకాశం ఉంది. అహ్మదాబాద్‌లో సౌతాఫ్రికాతో మ్యాచ్ ముగించుకుని సూర్య నేరుగా ముంబయి చేరుకోనున్నాడు.జట్టులో చాలావరకు స్థానాలు ఖరారైనప్పటికీ, కొన్ని స్లాట్స్ విషయంలో మాత్రం ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ముఖ్యంగా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫామ్ ఆందోళన కలిగిస్తోంది. ఆసియా కప్ సమయంలో వైస్ కెప్టెన్‌గా ఎంపికైన గిల్, పొట్టి ఫార్మాట్‌లో మాత్రం తడబడుతున్నాడు. అతని కోసం సంజు శాంసన్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్చడం లేదా పక్కన పెట్టడం వంటివి జరిగాయి. దీనికి తోడు లఖ్‌నవూ టీ20కి ముందు గిల్ మెడ గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అతను ఫిట్ నెస్ సాధిస్తాడా లేద సెలెక్టర్లు కఠిన నిరయం తీసుకుంటారా అనేది చూడాలి. న్యూజిలాండ్ సిరీస్‌ను టీమ్‌ఇండియా వరల్డ్ కప్ సన్నాహకాల్లో చివరి అంకంలో భాగంగా చూస్తోంది. ఇప్పటికే అందుబా టులో ఉన్న ఆటగాళ్ల ఫామ్‌ను బట్టి పటిష్టమైన జట్టును తయారు చేయాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. ఈ ఎంపికలో సీనియర్లకు విశ్రాంతి ఇస్తారా లేక యువకులకు పెద్దపీట వేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ఏది ఏమైనా రేపు సాయంత్రానికల్లా వరల్డ్ కప్ భారత జట్టుపై ఒక క్లారిటీ వచ్చేస్తుంది.





# యువరాజ్ సింగ్, ఉతప్ప ఆస్తులు ఈడీ అటాచ్

**• బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం**

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం జరిగింది. భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. ఇందులో యువరాజ్ సింగ్ రూ.2.5 కోట్లు, ఉతప్ప రూ.8.26 లక్షల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ ఇద్దరు ఆటగాళ్లతోపాటు ప్రముఖ సినీ సెలబ్రిటీల ఆస్తులను సైతం ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ. 7.93 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ లిస్ట్‌లో యువీ, ఉతప్పతోపాటు సినీ నటులు ఊర్వశీ రౌతెలా, సోనూ సూద్, మిమి చక్రహొర్తి, అంకుశ్ హజారా, నేహా శెట్టి ఉన్నారు. వీళ్లంతా గతంలో '1%ఇదీవ్%' అనే ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్ కేసు వ్యవహారంలో ఇప్పటికే వీళ్లకు నోటీసులు ఇచ్చిన దర్యాప్తు సంస్థ విచారించింది. అలాగే అనేక మందిని ఈ యాప్ లూటీ చేసినట్లు దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. ఇదే కేసులో ఇప్పటికే మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులను కూడా ఈడీ అటాచ్ చేసింది. మొత్తం రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. ఈ సెలబ్రిటీలు అందరూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ 1%ఇ% తో ఎండార్స్‌మెంట్ అగ్రిమెంట్లు చేసుకున్నారని, సోషల్ మీడియాలో యాప్‌ను ప్రమోషన్ చేశారని దర్యాప్తులో స్పష్టమైంది.కాగా, 2011 వన్డే వరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా ఛాంపియన్‌గా నిలవడంలో యువరాజ్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన యువీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచాడు.

# కీలక పోరు కోసం టీమిండియాలో మార్పులు

## తుది జట్టులోకి సంజూ శాంసన్

అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న ఐదో టీ20 సమరంలో టాస్ ముగిసింది. ఈ నిరయాత్మక పోరులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సూర్యకుమార్ యాదవ్ నేత ృత్వంలోని టీమ్ ఇండియా తొలుత బ్యాటింగ్ చేయనుంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో భారత్ ఇప్పటికే 2-1 ఆధిక్య ంలో ఉండగా, ఈ మ్యాచ్ గెలిచి సరికొత్త చరిత్ర స ృష్టించాలని పట్టుదలగా ఉంది. ఎందుకంటే ఇప్ప టివరకు దక్షిణాఫ్రికాపై సొంత గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ కూడా గెలవలేదు. ఈరోజు గెలిస్తే ఆ లోటు తీరిపోతుంది. ఈ కీలక పోరు కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో మూడు ప్రధాన మార్పులు చేసింది. వ్యక్తిగత కారణాలతో గత మ్యాచ్‌కు దూరమైన స్పీడ్ స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తిరిగి జట్టులోకి రాగా, గాయపడిన శుభ్‌మన్ గిల్ స్థానంలో సంజూ శాంసన్ తుది జట్టులోకి వచ్చాడు. అలాగే కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ కు చోటు దక్కింది. నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా కాలి బొటనవేలికి గాయం కావడంతో గిల్ ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తన పేసర్ అన్రిచ్ నోకియాను పక్కన పెట్టి, స్పిన్నర్ జార్జ్ లిండేను బరిలోకి దింపింది. ఈ మ్యాచ్‌లో అందరి కళ్లు యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మపైనే ఉన్నాయి. విరాట్ కోహ్లీ పేరిట ఉన్న ఒక భారీ రికార్డును బద్దలు కొట్టేందుకు అతను కేవలం 47 పరుగుల దూరంలో



ఉన్నాడు. ఒక క్యాలెండర్ ఇయర్ (ఏడాది)లో అత్యధిక టీ20 పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా కోహ్లీ (2016లో 1614 పరుగులు) రికార్డును అభిషేక్ అధిగమించే అవకాశం ఉంది. అదే సమయంలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ టీమిండియాను కాస్త కలవరపెడుతోంది. ఈ ఏడాది ఆడిన 18 ఇన్నింగ్స్‌ల్లో సూర్య ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోవడంతో, ఈరోజు భారీ ఇన్నింగ్స్ ఆడాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. దక్షిణాఫ్రికా జట్టుకు కూడా ఈ మ్యాచ్ చావోరే వో లాంటిది. సిరీస్ కోల్పోకుండా ఉండాలంటే వారు ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి. 2023 జనవరి నుంచి ఆడిన 13 ద్వైపాక్షిక సిరీస్‌ల్లో దక్షిణాఫ్రికా కేవలం ఒక్కటి మాత్రమే గెలిచింది. ఈ గణాంకాలు చూస్తుంటే ఆ జట్టు ఎంతటి ఒత్తిడి లో ఉందో అర్థమవుతోంది. అయితే, అహ్మదాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది కాబట్టి భారీ స్కోరు నమోదయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళ మంచు కురిసే ఛాన్స్ ఉన్నందున, ఛేజింగ్ చేసే జట్టుకు ప్రయోజనం ఉంటుందని భావించి దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. మరి భారత బ్యాటర్లు దక్షిణాఫ్రికా బౌలర్లను ఎలా ఎదుర్కొంటారో చూడాలి. ఇరు జట్ల స్క్వాడ్స్ ఇవే టీమిండియా : అభిషేక్ శర్మ, సంజు శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ దక్షిణాఫ్రికా స్క్వాడ్ : క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), రీజా హెండ్రిక్స్, ఐడెన్ మార్క్రరం (కెప్టెన్), డెవాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డోనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జెన్సన్, కార్బిన్ బాష్, లుంగీ ఎన్గిడి, ఓట్నీల్ బార్ట్‌మాన్

# ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జారండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జారండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్స్‌లతో 101) విధ్వంసకర శతకంతో జారండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జారండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జారండ్ నిరీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్స్‌లతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జారండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ క ృష్ణ మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్, అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు.ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టులేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు.మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేకపోయాడు.దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.





# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

**- తుదిపోరులో తలపడనున్న భారత్, పాకిస్థాన్**

అండర్ 19 ఆసియా కప్ 2025 వన్డే టోర్నీలో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శ్రీలంకతో శు క్రవారం జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన భారత్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌ను 20 ఓవర్లకు కుదించగా. భారత కుర్రాళ్లు ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిరీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 138 పరుగులు చేసింది. కెప్టెన్ విమత్ దిన్సారా(29 బంతుల్లో 4 ఫోర్లతో 32), చమికా హీనాటిగలా(38 బంతుల్లో 3 ఫోర్లతో 42) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో హెనిల్ పటేల్, కాన్షిక్ చౌహాన్ రెండేసి వికెట్లు తీయగా.. కిషన్ సింగ్, దీపేష్ దేవంద్రన్, ఖిలాన్ పటేల్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 టీమ్ 18 ఓవర్లలో 2 వికెట్లకు 139 పరుగులు చేసి మరో 12 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే(7)తో పాటు వైభవ్ సూర్యవంశీ(9) విఫలమైనా.. ఆరోన్ జార్జ్(49 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 58 నాటౌట్), విహాన్ మల్హోత్రా(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 61 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు.శ్రీలంక బౌలర్లలో రసిత్ నిమ్సారా(2/31) ఒక్కడే రెండు వికెట్లు తీసాడు. ఐపీఎల్ 2026 మినీ వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ రూ.30 లక్షలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.మరో సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ అండర్ 19 టీమ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 27 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 121 పరుగులకు ఆలౌటైంది.

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక
శనివారం,
డిసెంబర్ 20, 2025



## ‘అఖండ 2’ సక్సెస్.. వారణాసిలో బాలయ్య, బోయపాటి ప్రత్యేక పూజలు



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ‘అఖండ 2’ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా విజయోత్సాహంలో భాగంగా బాలకృష్ణ, బోయపాటి శ్రీను వారణాసిలో పర్యటించి కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. సినిమా సక్సెస్ అయిన సందర్భంగా చిత్ర బృందం వారణాసిలో ప్రత్యేక పూజలు నిర్వహించింది. ఈ పర్యటనలో బాలకృష్ణ, బోయపాటి ఇద్దరూ సంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి కనిపించారు. దీనికి సంబంధించిన ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అభిమానులు ఈ వీడియోను విస్తృతంగా షేర్ చేస్తున్నారు.డిసెంబర్ 12న విడుదలైన ‘అఖండ 2’ చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. హిందుత్వం, ఆధ్యాత్మికత నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రంలో సంయుక్త మీనన్ కథానాయికగా, ఆది పినిశెట్టి ప్రతినాయకుడిగా నటించారు.

## తెలుగు సినిమాలను మిస్ అవుతున్నా...



టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, తాను మళ్లీ తెలుగు సినిమాల్లో నటించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నానని, ‘బాహుబలి’ వంటి గొప్ప చిత్రంలో నటించడం తన కల అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని పంజాగుట్టలో ప్రముఖ మేకప్ ఆర్టిస్ట్ కడాలి చక్రవర్తి (చక్రి) కొత్తగా ఏర్పాటు చేసిన “సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో – అకాడమీ”ని రకుల్ ప్రీత్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, తెలుగు చిత్ర పరిశ్రమతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.“నాకు తొలి విజయాన్ని అందించింది తెలుగు సినిమానే. ఇక్కడి ప్రేక్షకులు నన్ను ఎంతో ఆదరించారు. ఈ మధ్య కాలంలో తెలుగు సినిమాలు చేయకపోవడంతో అందరినీ చాలా మిస్ అవుతున్నాను. మంచి కథ దొరికితే తప్పకుండా నటిస్తాను. నా అభిమానులంతా నా కోసం ప్రార్థించండి” అని రకుల్ కోరారు. హైదరాబాద్‌లో ఉండి షూటింగ్ చేయాలనే కోరిక బలంగా ఉందని, ప్రస్తుతం కొన్ని కథలు వింటున్నానని ఆమె వెల్లడించారు.‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రకుల్, అతి తక్కువ కాలంలోనే ఎన్టీఆర్, మహేశ్ బాబు, రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో కలిసి నటించి స్టార్‌డమ్ సంపాదించారు. ప్రస్తుతం బాలీవుడ్ చిత్రాలపై దృష్టి సారించిన ఆమె, నిర్మాత జాకీ భగ్నానీని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

## ‘పుష్ప 2’ రికార్డు బ్రేక్ చేసిన ‘ధురంధర్’...

### ఓటీటీలో ఆల్ టైమ్ రికార్డు!




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ‘ధురంధర్’ థియేటర్లలో రికార్డులు సృష్టిస్తూనే, ఓటీటీ డీల్‌లోనూ కొత్త సంచలనానికి తెరలేపింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కళ్లు చెదిరే ధరకు సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ డీల్ విలువ ఏకంగా రూ. 285 కోట్లుగా ఉంది. ఇది ఇటీవలే ‘పుష్ప 2’ సాధించిన రూ. 275 కోట్ల ఓటీటీ డీల్‌ను అధిగమించడం గమనార్హం.‘ఉరీ’ ఫేమ్ ఆదిత్య ధర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదలైంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ. 700 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి, రూ. 1000 కోట్ల క్లబ్ వైపు దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలోనే ఓటీటీ హక్కులకు భారీ పోటీ ఏర్పడింది. నిబంధనల ప్రకారం, థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాత, అంటే 2026 జనవరి 30 లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ‘ధురంధర్’ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది.అయితే, ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉండటంతో నెట్‌ఫ్లిక్స్ కుదుర్చుకున్న రూ. 285 కోట్ల ఒప్పందం కేవలం మొదటి భాగానికా లేక రెండు భాగాలకు కలిపా అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో ఆర్. మాధవన్, సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, అర్జున్ రాంపాల్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషించారు. ఇక ‘ధురంధర్: రివెంజ్’ పేరుతో రానున్న రెండో భాగం 2026 మార్చి 19న విడుదల కానుంది.

## ట్రంప్ ఇచ్చిన క్రిస్మస్ విందుకు హాజరైన బాలీవుడ్ నటి మల్లికా షెరావత్



ప్రముఖ బాలీవుడ్ నటి మల్లికా షెరావత్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన క్రిస్మస్ విందుకు ఆమెకు ప్రత్యేక ఆహ్వానం అందింది. నిన్న జరిగిన ఈ వేడుకకు హాజరైన మల్లిక, తన ఆనందాన్ని సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. ఇవాళ ఇన్‌స్టాగ్రామ్‌లో అక్కడి ఫొటోలను, వీడియోలను షేర్ చేశారు.ఈ వేడుకలో పాల్గొనడం “మాటల్లో చెప్పలేని అదుతేమైన అనుభూతి” అని మల్లికా పేర్కొన్నారు. తనకు ఈ గౌరవం దక్కినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందంగా అలంకరించిన క్రిస్మస్ చెట్లు, విద్యుత్ దీపాల మధ్య దిగిన ఫొటోలను ఆమె పోస్ట్ చేశారు. ఈ సందరరేగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న వీడియోను కూడా ఆమె పంచుకున్నారు. ఆ వీడియోలో ప్రేక్షకుల్లో మల్లిక కూడా కనిపించారు.మల్లికా షెరావత్‌కు వైట్‌హౌస్ నుంచి ఆహ్వానం రావడం ఇది రెండోసారి. గతంలో 2011లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌కు ఆమె హాజరయ్యారు. 2008 అమెరికా ఎన్నికల నేపథ్యంలో తెరకెక్కిన ‘పాలిటిక్స్ ఆఫ్ లవ్’ చిత్రంలో నటించినందుకు అప్పట్లో ఆమెను ఆహ్వానించారు.కెరీర్ విషయానికొస్తే, ‘మర్డర్’ సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మల్లిక.. ‘హిస్స్’, ‘పాలిటిక్స్ ఆఫ్ లవ్’ వంటి అంతర్జాతీయ చిత్రాల్లో కూడా నటించారు. ఇటీవల ఆమె రాజ్‌కుమార్ రావ్, తృప్తి డిమ్రితో కలిసి ‘విక్కీ విద్యా కా వో వాలా వీడియో’ చిత్రంలో కనిపించారు.

## చూసేవాళ్ల కళ్లలోనే లోపం

### విమర్శలను కొట్టిపారేసిన నటుడు



ప్రముఖ నటుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ‘ధురంధర్’ సినిమా ట్రైలర్ లాంచ్‌లో జరిగిన ఓ సంఘటనపై సీనియర్ నటుడు రాకేశ్ బేదీ తాజాగా స్పందించారు. ఈ సినిమాలో ఆయన 71 ఏళ్ల రాజకీయ నాయకుడి పాత్ర పోషించగా, 20 ఏళ్ల సారా అర్జున్ ఆయన కూతురిగా నటించింది. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో రాకేశ్, సారాని ఆప్యాయంగా పలకరించిన వీడియో వైరల్ అయింది. ఆయన ఆమె భుజంపై ముద్దు పెడుతున్నట్లు కనిపించడంతో సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై రాకేశ్ స్పందిస్తూ ‘ఇది చాలా మూర?త్వం’ అని కొట్టిపారేశారు.“సారా వయసులో నా కన్నా సగానికంటే తక్కువ. సినిమాలో నా కూతురిగా నటించింది. షూటింగ్ సమయంలో కలిసినప్పుడల్లా ఒక తండ్రికి కూతురు ఎలా ఆప్యాయంగా హగ్ ఇస్తుందో, తను కూడా నన్ను అలాగే పలకరించేది. మా మధ్య మంచి తండ్రీకూతుళ్ల బంధం ఉంది. ఆ రోజు వేదికపై కూడా అదే ఆప్యాయతను చూపించాను. కానీ ప్రజలు అందులోని ప్రేమను చూడటం లేదు. చూసేవాళ్ల కళ్లలోనే లోపం ఉంటే మనమేం చేయగలం?” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సారా తల్లిదండ్రులైన నటుడు రాజ్ అర్జున్, సన్య కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారని రాకేశ్ గుర్తు చేశారు. “ఆమె తల్లిదండ్రులు అక్కడే ఉండగా, బహిరంగంగా అందరి ముందు నేనెందుకు చెడు ఉద్దేశంతో అలా ప్రవర్తిస్తాను? సోషల్ మీడియాలో చిన్న విషయాన్ని పెద్దది చేసి వివాదం సృష్టించడం అలవాటైపోయింది” అని ఆయన అన్నారు.





## ట్రైలర్ టాక్: బైరాన్‌పల్లి యుద్ధంలో ఫుట్‌బాల్ ఛాంపియన్

టాలీవుడ్ లో ఇప్పుడు పిరియాడిక్ సినిమాల ట్రెండ్ నడుస్తోంది. ఆ కోవలోకే వస్తోంది వైజయంతీ మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా నిర్మిస్తున్న ‘ఛాంపియన్’. ఇప్పటికే టీజర్ తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ట్రైలర్ ను మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా గ్రాండ్ గా రిలీజ్ చేశారు. ట్రైలర్ చూస్తుంటేనే ఇదొక ఎపిక్ డ్రామా అని అర్థమైపోతోంది. రోషన్ కెరీర్ లోనే ఇది బిగ్గెస్ట్ బడ్జెట్ సినిమాగా కనిపిస్తోంది.కథ విషయానికి వస్తే 1948 నాటి హైదరాబాద్ బ్యాక్ డ్రాప్ లో సినిమాను సెట్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ సంస్థానంలో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు, రజాకార్ల ఆగడాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఇందులో హీరో రోషన్ ఒక ఫుట్‌బాల్ ప్లేయర్ గా కనిపిస్తున్నాడు. లండన్ వెళ్లి వరల్డ్ ఛాంపియన్ అవ్వాలనేది అతని కల. కానీ విధి అతన్ని ఆట మైదానం నుంచి యుద్ధభూమికి ఎలా లాక్కొచ్చింది అనేది చాలా ఆసక్తికరంగా చూపించారు.విజువల్స్ పరంగా సినిమా స్ట్రాంగ్ గా ఉన్నట్లు అనిపిస్తోంది. బైరాన్‌పల్లి ఇన్సిడెంట్, ఆనాటి పల్లెటూరి వాతావరణం, రజాకార్ల దాడులు.. ప్రతీ ఫ్రేమ్ లో మేకర్స్ పెట్టిన ఖర్చు కనిపిస్తోంది. చరణ్ అన్నట్లుగానే ఇది ‘లగాన్’ సినిమాను గుర్తు చేస్తూనే, దానికి ఫుల్ యాక్షన్ జోడించినట్లుగా ఉంది. ముఖ్యంగా యుద్ధ సన్నివేశాల్లో వచ్చే బ్లాస్టింగ్స్, గన్ ఫైట్స్ గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి.హీరోగా రోషన్ మేకోవర్ కూడా కొత్తగా ఉంది. ఫస్ట్ హాఫ్ లో ఒక స్టైలిష్ ఫుట్‌బాల్ ప్లేయర్ గా, సెకండ్ హాఫ్ లో తుపాకీ పట్టిన రెబల్ గా రెండు వేరియేషన్స్ లో ఇరగదీశాడు. “ఈ ఊరుని విడవడం.. నా ప్రాణం విడిచినప్పుడే సుందరయ్య” వంటి డైలాగ్స్ సినిమాలోని ఎమోషనల్ డెప్త్ ను చూపిస్తున్నాయి.

## రేసులోనే పెద్ది..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పెద్ది సినిమా 2026 మార్చి 27న రిలీజ్ లాక్ చేశారు. బుచ్చి బాబు డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ కలిసి నిర్మిస్తున్నారు. ఏ.ఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలో చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఆల్రెడీ సినిమా నుంచి రిలీజైన చికిరి సాంగ్ సెన్సేషనల్ హిట్ కాగా ఫస్ట్ షాట్ గా వచ్చిన టీజర్ పెద్ది పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఐతే పెద్ది సినిమా రిలీజ్ విషయంలో ఇంకా డౌట్ కొనసాగుతూనే ఉంది. ది ప్యారడైజ్, పెద్ది రెండు సినిమాలు.. చరణ్ పెద్ది సినిమాను మార్చి 27 రిలీజ్ ఫిక్స్ చేశారు. మార్చి 26న నాని ది ప్యారడైజ్ సినిమా వస్తుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్ లో దసరా తర్వాత వస్తున్న ది ప్యారడైజ్ మీద భారీ హైప్ ఏర్పడింది. ది ప్యారడైజ్, పెద్ది రెండు సినిమాలు వెంట వెంటనే రిలీజ్ అవుతున్నాయి. రెండు సినిమాలు రెండు డిఫరెంట్ కంటెంట్ తో వస్తున్నాయి. రేసులో ఏ సినిమా కూడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదనిపిస్తుంది. ఐతే రీసెంట్ గా పెద్ది సినిమానే మార్చి 27 నుంచి సమ్మర్ కి షిఫ్ట్ అవుతుందని టాక్ వచ్చింది. కానీ ఆ వార్తలకు మరోసారి హీరో ద్వారా చెక్ పడింది. లేటెస్ట్ గా ఛాంపియన్ సినిమా ఈవెంట్ కి వచ్చిన చరణ్ పెద్ది సినిమా మార్చి 27న వస్తుందని మరోసారి అనౌన్స్ చేశాడు. సో పెద్ది అయితే అనుకున్న డేట్ కే వచ్చేలా దాదాపు ఫిక్స్ అయినట్టే. ఇక నాని కూడా తన ప్రమోషన్స్ లో మార్చి 26 రిలీజ్ అని చెబుతున్నాడు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్.. పెద్ది డేట్ న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ అనుకున్నారన్న టాక్ వచ్చింది. కానీ మళ్లీ ఆ ప్రయత్నాన్ని వెనక్కి తీసుకున్నారు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాను సమ్మర్ కి షిఫ్ట్ చేసి పెద్దిని అనుకున్న డేట్ కే తీసుకు రావాలని ప్లాన్ చేశారు మైత్రి మూవీ మేకర్స్. సో చరణ్ అనౌన్స్ మెంట్ తో మరోసారి పెద్ది అనుకున్న డేట్ కి రావడం పక్కా అని తెలుస్తుంది.



Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com